بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

Weekly BADAR Qadian Telugu

www.akhbarbadrqadian.in

సంపుటి 5

సంచిక 31

వార్షిక చందా 500/-రూ॥

30 జులై 2020, 08 జుల్ హజ్ 1441, హి.ఖ 30 వఫా 1399, హి.శ.

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ

وَبَارِكْ لَنَا فِيْ عُمْرِهٖ وَاَمْرِهٖ۔

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا تَاْكُلُوْۤا اَمْوَالَكُمْ بَيْنَكُمْ بِالْبَاطِلِ اِلَّاۤ اَنْ تَكُوْنَ تِجَارَةً عَنْ تَرَاضٍ مِّنْكُمْ ۟ وَلَا تَقْتُلُوْۤا اَنْفُسَكُمْ ؕ اِنَّ اللّٰهَ كَانَ بِكُمْ رَحِيْمًا ○ (النساء:30)

“ ఓ విశ్వాసులారా! ధర్మహీన పద్దతులతో మీ ఆస్తులను పరస్పరము కాజేయకుడు. మీ పరస్పర అంగీకారముతో చేయు వ్యాపారమైనచో (మీకు అధికారము గలదు.) మిమ్ములను మీరు ఆర్థికముగా చంపుకొనకుడు. నిశ్చయముగా అల్లాహ్ మీ పట్ల కనికరము చూపును. (నిసా: 30)

ఇస్లాం గౌరవ మర్యాధలను పట్టించుకోని వారు ఎంతటి వారైనను అల్లాహ్ తాలావారి గౌరవ మర్యాధలను కూడ లెక్కచేయడు. అలాంటి వారు ఆధ్యాత్మికులు, ముసల్మానులు అనబడరు.

పక్షపాత ధోరణితో సత్యాన్ని తిరస్కరించిన వారిని, శాంతియుత కాలంలో ఎవరు అవతరించ వలసిన అవసరం లేదని భావించేవారిని కరుణించబడుటకు అర్హులుని భావించుము.

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

### అహ్మదియ్యత్ ద్వారా ఇస్లాం రక్షణ:

నేటి కాలంలో ఏనుగుల సైన్యం వలే ఇస్లాంపై దాడులు చేస్తున్నారు. ముసల్మానుల పరిస్థితి చాలా దయనీయముగా మారిపోయింది. ఇస్లాం నిస్సహాయస్థితికి చేరుకుంది. ఏనుగుల సైన్యం ఉత్సాహంగా ఉన్నది. కాని అల్లాహ్ తాలా మరల ఆ దృశ్యాన్నే పునరావృత్తం చేయాలని భావిస్తున్నాడు. పక్షుల ద్వారా మరల ఆదే విధముగా పని చేయించాలని చూస్తున్నాడు. మన జమాఅత్ అట్టి సైన్యాన్ని ఏ మాత్రం ఎదుర్కొనగలదు?. వారి ఐక్యత, బలం, ధనము ముందు మన పేరుకూడ సరిపోదు. కాని అల్లాహ్ తాలా ఏనుగుల సైన్యపు సంఘటనల గురించి ఎలాంటి సంతృప్తి కరమైన సూక్తులను అవతరించాడో మనం వీక్షించ వచ్చును. నాపై కూడ ఈ విధముగానే దైవవాణి అవతరించినది. దీనిని బట్టి చూసినచో దేవుని శక్తి సామర్థ్యాలు తమ పనిని కొనసాగిస్తున్నట్లు అర్థమవుతుంది. ఆc పవిత్ర ఖుర్ఆన్ పట్ల అభిమానం ఉన్నవారే ఈ విషయాన్ని నమ్మగలరు. ఇస్లాం పట్ల ప్రేమాభిమానాలు లేనివారు ఈ విషయాల పట్ల ఎన్నడు ఆసక్తిని కనబర్చెదరు?. ఇస్లాం మరియు విశ్వాసం అనగా దేవుని అభిప్రాయాన్ని ఏకీభవించడం అని అర్థం. ఇస్లాం గౌరవ మర్యాధలను పట్టించుకోని వారు ఎంతటి వారైనను అల్లాహ్ తాలావారి గౌరవ మర్యాధలను కూడ లెక్కచేయడు. అలాంటి వారు ఆధ్యాత్మికులు, ముసల్మానులు అనబడరు. దేవుని మాటలను చులకన భావంతో చూడకుము. పక్షపాత ధోరణితో సత్యాన్ని తిరస్కరించిన వారిని, శాంతియుత కాలంలో ఎవరు అవతరించ వలసిన అవసరం లేదని భావించేవారిని కరుణించబడుటకు అర్హులని భావించుము. ఎంతటి విచారం!. శత్రువుల ఎత్తుగడలకు ఇస్లాం ఏ విధముగా బలి అవుతుందో వారు గ్రహించడం లేదు. నలువైపుల నుండి ఇస్లాంపై దాడుల మీద దాడులు జరుగుచున్నాయి. కరుణా ప్రపూర్ణుడైన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను అవమానిస్తున్నారు. అయినా కూడ ఎవరు అవతరించ వలసిన అవసరం లేదని మాట్లాడు తుంటారు.

### న్యాయ విధానం నుండి ఇస్లాంయే ప్రయోజనం పొందగలదు:

న్యాయ పరంగా వ్యవహరించడం వలన మనకు ఎక్కువ లాభాలు చేకూరును. దానితో మనమే ఎక్కువగా ప్రయోజనంను పొందవచ్చును. ఇతర మతాల వారిని ఓడించుటకు ఇది కూడ ఒక మార్గమే. ఎందుకనగా మన వద్ద నిజాలు, సత్యాలు, వాస్తవాలతో కూడిన ఒక ఖజానాయే గలదు. ఎన్నడు అంతరించిపోని ఒక పరంపరను మనం ఆ ఖజాన ద్వారా ప్రారంభించ వచ్చును. ఇందుకు భిన్నముగా ఆర్యులుగాని, ఫాద్రీలు గాని ఎలాంటి సత్యనిదర్శనాలను చూపించగలరు. ఫాద్రీలు గత 50 సంవత్సరాల నుండి ఎన్ని వాస్తవాలను చూపించారు. వారు కేవలం తిట్ల పురణాలు తప్ప మరేదైన చూపించారా?. రాబోవు కాలంలో కూడ వారు ఈ విధముగానే ప్రవర్తించెదరు. హిందువుల చేతిలో కూడ ఆరోపణలు తప్ప మరేమియును లేవు. ఒకవేళ ఏ ఫాద్రీనైన, ఏ ఆర్యుడినైన తమ మతపరమైన మహిమలను గాని, విశిష్టతలను గాని వివరముగా తెలియజేయమని పోటికి పిలిచినచో వారు నా ముందు ఒక్క క్షణం కూడ నిలువలేరని నేను ఖచ్చితముగా తెల్పుచున్నాను.

### పాప విమోచన:

ఒక మతానికి దేవుని గుర్తింపే ఒక ప్రాథమిక పునాది కావలెను. ఈ ప్రాథమికత సరికానంత వరకు ఇతర ఆచరణలు ఎలా పవిత్రం చేయబడుతాయి. క్రైస్తవులు ఇతర మతాల వారి ఆధ్యాత్మికతపై అనేక రకాల ఆరోపణలు చేస్తుంటారు. వారు రక్త సమర్పణ వంటి సిద్ధాంతాన్ని విశ్వసిస్తూ ఇతరులపై ఆరోపణలు చేస్తూంటారు. నాకు అర్థం కాని విషయం ఏమిటనగా, రక్త సమర్పణ వంటి సిద్దాంతం ఉన్నచో మరి దేవుడు శిక్షిస్తాడనే భయం వారిలో ఎందుకు ఉంటుంది?. తమ పాపాలన్ని ఏసుక్రీస్తుపై వేయడం నిజం కాదా?. పైగా అతనిని శాపగ్రస్తుడిని చేశారు, మూడు రోజులు సమాధిలో ఉంచారు. ఇలాంటి స్థితిలో ఒకవైపు పాపాలకు బదులుగా శిక్షను అనుభవించినప్పుడు మరి రక్త సమర్పణ సిద్ధాంతం ఉ ండి ఏం ప్రయోజనం?. రక్త సమర్పణ సిద్ధాంతమే పాపాలకు దారులు తీస్తుంది. సిద్ధాంతం చాలా ప్రభావాన్ని చూపుతుంది అనేది ఒక సత్యం. చూడండి! హిందువుల దృష్టిలో ఆవులకు చాలా ప్రాముఖ్యత, ప్రాధాన్యత గలదు. దాని ప్రభావం వారిలో ఎంతగా కనబడుతుందనగా, వారు చివరికి ఆవు మూత్రంను, పేడను కూడ పవిత్రముగానే భావిస్తారు. ఆపై పవిత్రులను చేయునని విశ్వసించుతారు. ఆవు విషయంలో వారికి చెప్పలేనంత పౌరుషం గలదు. వారికి ఉన్నటువంటి ఆ పౌరుషం వలనే వారిలో ఈ సిద్ధాంతం రూపుదిద్దుకుంది. గుర్తుంచుకొనుము!. సిద్ధాంతాలు తల్లిని పోలి ఉంటాయి. ఆచరణలు పిల్లలను పోలి ఉంటాయి. ఏసుక్రీస్తు రక్త సమర్పణ చేసినప్పుడు, అతనిని విశ్వసించిన వారి పాపములన్నింటిని అతడు మోయుచున్నప్పుడు ప్రజలు ఏ కారణం చేత పాపములు చేయరని భావిస్తున్నారు?. ఆశ్చర్యకర విషయమేమనగా, క్రైస్తవులు రక్త సమర్పణ సిద్ధాంతమును గూర్చి వివరించుటకు ముందుగా దేవుని న్యాయము, ధర్మమును గూర్చి ప్రసంగించడం ప్రారంభిస్తారు. కావున నేను వారిని ప్రశ్నించునదేమనగా, జైద్ అనే వ్యక్తి చేసిన పాపములకు బకర్ అనే వ్యక్తి శిక్షను అనుభవించినప్పుడు ఇది ఎలా దేవుని న్యాయము, ధర్మము అనబడుతుంది?.

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి గురించి కొంత భాగమును నేడు ప్రస్తావించు చున్నాను. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి దాతృత్వము ప్రసిద్ధి చెందినది. ఆర్థిక త్యాగములు కూడ వారు చాల వరకు చేశారు. బదర్ యుద్ధములో పాల్గొన్న ప్రతి ఒక్కరికి నాలుగు వందల దీనార్లు తన తదనంతరం తన ఆస్తిలో నుండి ఇవ్వవలెనని హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి వసియ్యత్ చేశారు. అప్పటి వరకు బద్రి అనుచరులు వంద మంది వరకు ఉన్నారు.

తబూక్ యుద్ధము సన్నాహాల కొరకు అల్లాహ్ మార్గములో ధనము, ప్రయాణ సాధనాలను అందించవలెనని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులకు, ధనికులకు పిలుపు నిచ్చినప్పుడు హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి వంద ఔఖియాలను సమర్పించారు. ఒక ఔఖియాకు 40 దిర్హంలు అనగా సుమారు నాలుగు వేల దిర్హంలు. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజి, అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి భూమండలంపై అల్లాహ్ తాలా నిధులలో రెండు నిధులు అని, వారు అల్లాహ్ ప్రీతి కొరకే ఖర్చు చేస్తారని కొనియాడారు.

హజ్రత్ ఉస్మాన్ రజి నుండి ఒక భూమిని నలభై వేల దీనార్లకు హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి కొనుగోలు చేశారు. ఆపై దానిని బనూ జుహ్‌రహ్‌లోని పేదలు, నిరాశ్రయులకు, ప్రవక్త (స) సతీమణులకు పంచి పెట్టారు.

అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి దైవ మార్గములో చాలా ఖర్చు చేసేవారు. ఒక్కొకసారి వీరు ఒక్క రోజులోనే ముప్పై మంది బానిసలకు స్వతంత్రము కల్పించేవారు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్‌రజిను పిలిపించి " జిబ్రాయీల్ నా వద్దకు వచ్చి అబ్దుర్రహ్మాన్ రజితో ఆతిథ్యము నివ్వాలిసి, పేదలకు ఆహార సామాగ్రిని అందించాలని, యాచకులకు దానము చేయవలెనని, ఇతరుల కంటే తమ బంధువులపై ఖర్చు చేయుటకు అధిక ప్రాధాన్యత నివ్వవలెనని తెలుపుము, అతడు అలా చేసినచో అతని ధనము పవిత్ర మగును అని తెలిపి వెళ్ళిపోయాడు" తెలియజేశారు.

ఒక సారి వారు రజి తమ ధనములోని అర్ధ భాగము అనగా నాలుగు వేల దిర్హమ్‌లను అల్లాహ్ మార్గములో ఖర్చు చేసినారు. మరొకసారి నలభై వేల దిర్హమ్‌లు, మరొసారి మరో నలభై వేల దిర్హమ్‌లు అల్లాహ్ మార్గములో ఖర్చు చేసినారు. ఒక సారి ఐదు వందల గుర్రాలను దైవ మార్గములో సమర్పించుకొన్నారు. మరొకసారి ఐదు వందల ఒంటెలను దైవ మార్గములో ఇచ్చివేసిరి.

హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి 31వ హిజ్రి సంవత్సరములో మరి కొందరి దృష్టిలో 32వ హిజ్రి సంవత్సరములో మృతి చెందారని చెప్పుకుంటారు. వారు రజి 72 సం॥ల జీవితాన్ని పొందారు. మరి కొందరు 78 సం॥లు జీవించారని, బఖీ స్వర్గములో సమాధి చేయబడ్డారని పేర్కొన్నారు. హజ్రత్ ఉస్మాన్ రజి వారి అంత్యక్రియ ప్రార్థన చదువించారు.

ప్రస్తావించబడుచున్న మరొక అనుచరుని పేరు హజ్రత్ సాద్ బిన్ మఆజ్ రజి. వీరు రజి అన్సార్‌లోని ఔస్ తెగకు చెందిన బనూ అబ్దుల్ అష్‌హల్ కుటుంబానికి చెందిన వారు. వారు ఔస్ తెగకు నాయకునిగా ఉండేవారు.

నిస్సందేహముగా అన్సార్‌లలో హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ రజికు మక్కా నుండి ప్రస్థానం చేసి వచ్చిన అనుచరులలో హజ్రత్ అబూబకర్ రజికు ఉన్నటు వంటి గొప్ప స్థానము గలదు.

అంతగొప్ప అనుచరుడు నిండు యవ్వనంలో మృతి చెందినప్పుడు, అతని మరణం వలన నిస్సందేహముగా ఆకాశంలో ఉన్నటువంటి కరుణామయుడి సింహాసనమే చలించి పోయిందని, అలా చలించడం సఅద్ రజి ఔనత్యానికి నిదర్శనము, సాక్ష్యం అని ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారు.

హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ రజి బదర్, ఉహద్ మరియు ఖందఖ్ యుద్ధాలలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పాల్గొన్నారు. బదర్ యుద్ధం రోజు ఔస్ తెగకు చెందిన పతాకము హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ రజి చేతిలోనే ఉండెను.

మొత్తానికి వారి ప్రస్తావన కొనసాగుతుంది. రాబోవు జుమా లో ఇన్షా అల్లాహ్ మిగిలిన అంశమును ప్రస్తావించెదను.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 26 జూన్ 2020,(26 ఎహ్సాన్ 1399 హి.ష) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُولُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔ بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

గత ఖుత్బాలో కూడ హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి గురించి ప్రస్తావించబడినది. మిగిలిన మరి కొంత భాగమును నేడు ప్రస్తావించు చున్నాను. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి దాతృత్వము ప్రసిద్ధి చెందినది. ఆర్థిక త్యాగములు కూడ వారు చాల వరకు చేశారు. నేడు ఈ అంశము గూర్చిన అనేక విషయములను తెలుపుదును. బదర్ యుద్ధములో పాల్గొన్న ప్రతి ఒక్కరికి నాలుగు వందల దీనార్లు తన తదనంతరం తన ఆస్తిలో నుండి ఇవ్వవలెనని హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి వసియ్యత్ చేసినట్లు ఒక కథనములో పేర్కొనబడెను. కావున ఆ వాంగ్మూలము మేరకు వారిలో ఆ నగదును పంచడం జరిగింది. అప్పటి వరకు బద్రి అనుచరులు వంద మంది వరకు ఉన్నారు.

(అల్ అసాబ ఫిత్తమీజి స్సహాబ, సంపుటి 4, పుట 293, అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ , దారుల్ ఫికర్ బైరూత్ 1995)

తబూక్ యుద్ధము సన్నాహాల కొరకు అల్లాహ్ మార్గములో ధనము, ప్రయాణ సాధనాలను అందించవలెనని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులకు, ధనికులకు పిలుపు నిచ్చినప్పుడు అందరి కంటే ముందు హజ్రత్ అబూబకర్ రజి వచ్చి తమ గృహములో వున్నటు వంటి మొత్తం ధనమును, సామాగ్రిని అనగా నాలుగు వేల దిర్హంలకు సమానంగా అర్పించారు. మీ కుటుంబ సభ్యుల కొరకు ఏమైనా మిగిల్చినావా? అని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ రజి ను అడిగినప్పుడు, కుటుంబ సభ్యుల కొరకు అల్లాహ్, అతని ప్రవక్తను వదిలి వచ్చానని సమాధానమిచ్చారు. హజ్రత్ ఉమర్ రజి తమ గృహములోని సగం ధనమును తీసుకవచ్చారు. మీ కుటుంబ సభ్యుల కొరకు ఏమైనా మిగిల్చినావా? అని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉమర్ రజిను అడిగినప్పుడు కుటుంబ సభ్యుల కొరకు సగం ధనంను మిగిల్చినానని సమాధానమిచ్చారు.

హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి వంద ఔఖియాలను

సమర్పించారు. ఒక ఔఖియాకు 40 దిర్‌హంలు అనగా సుమారు నాలుగు వేల దిర్‌హంలు. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజి, అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి భూమండలంపై అల్లాహ్ తాలా నిధులలో రెండు నిధులు అని, వారు అల్లాహ్ ప్రీతి కొరకే ఖర్చు చేస్తారని కొనియాడారు. (సీరతతుల్ హల్బియతు, సంపుటి 3, పుట 184, ఘజ్వయే తబూక్, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002) (లుఘాతుల్ హదీస్ సంపుటి 4, పుట 527, పదం ఔకియ)

హజ్రత్ ఉమ్మె బకర్ బిన్తె మిస్వర్ రజి ఇట్లు ఉల్లేఖించారు. హజ్రత్ ఉస్మాన్ రజి నుండి ఒక భూమిని నలభై వేల దీనార్లకు హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి కొనుగోలు చేశారు. ఆపై దానిని బనూ జుహ్‌రహ్‌లోని పేదలు, నిరాశ్రయులకు, ప్రవక్త (స) సతీమణులకు పంచి పెట్టారు. మిస్వర్ బిన్ మఖ్రమహ్ ఇట్లు ఉల్లేఖించారు. నేను హజ్రత్ ఆయిషా రజియల్లాహు తఆలా అన్‌హాకు ఆ భూమిలో నుండి కొంత భాగమును బహుకరించగా దీనిని ఎవరు పంపారు? అని హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ తాలా అన్‌హా అడిగి తెలుసుకొనగా, అందుకు నేను అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి అని సమాధాన మిచ్చాను. అప్పుడు నా తరువాత ఎవరైతే ఎక్కువ సహనంను పాటించెదరో వారే మీ పట్ల ఉత్తమముగా వ్యవహరించుదురని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినట్లుగా హజ్రత్ ఆయిషా రజియల్లాహు తఆలా అన్‌హా వినిపించారు. అనంతరం ఓ అల్లాహ్! అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజికు స్వర్గములోని సల్‌సబీల్ చెలిమలోని పాయసంను త్రాగించుము అని దుఆ చేశారు.(అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 98, అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990) (రోషన్ సితారే, రచయిత గులాం బారి సైఫ్ గారు, సంపుటి 2, పుట 119)


మరొక కథనములో ఈ విధముగా గలదు. నా తర్వాత నా కుటుంబ సభ్యుల యోగక్షేమాలను సత్యవంతులు. సజ్జనులు మాత్రమే చూసుకొందురని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినట్లు గలదు. కావున అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి ప్రవక్త (స) సతీమణులకు వాహనములు సమకూర్చేవారు. వారిని హజ్ చేయించేవారు. వారి పల్లకిలపై పరదాలు వేయించేవారు. వారు పరదాలో వుంటూ, స్వతంత్రంగా విడిది చేసుకొనుటకు నిర్మానుష్యంగా వున్నటు వంటి లోయ ప్రాంతాలను వారి కొరకు ఎంపిక చేసేవారు. ( అల్ అసాబ ఫీత్తమీజిస్సహాబ, సంపుటి 4, పుట 292, అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1995)

ఒకసారి మదీనాలో ఆహార పదార్థాల కొరత ఏర్పడింది. ఆ సమయంలోనే సీరియా నుండి ఏడు వందల ఒంటెలపై గోదమ పిండి మరియు ఆహార పదార్థాలతో కూడిన సామాగ్రి గల ఒక బృందం మదీనాకు చేరుకుంది. ఫలితముగా మదీనాలో నలువైపుల ఉరుకులు పరుగులు మొదలైనాయి. ఈ ఉరుకులు పరుగులు ఏమిటి? అని హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ తాలా అన్‌హా అడిగి తెలుసుకొనిరి. అందుకు హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి వద్దకు ఏడు వందల ఒంటెలతో కూడిన ఒక వ్యాపార బృందము వచ్చినది. వాటిపై గోధుమ పిండి, ఇతర ఆహార పదార్థాలు ఉన్నాయి అని విన్నవించుకున్నారు. అప్పుడు విశ్వాసులకు తల్లి అయినా హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ తాలా అన్‌హా గారు అబ్దుర్రహ్మాన్ రజి మోకాళ్లపై నడుస్తు స్వర్గములో ప్రవేశించును అని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి అలైహి వసల్లం తెల్పుచుండగా నేను విన్నాను అని తెల్పినారు. ఈ విషయం హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి గారికి తెలియగానే వారు హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ తాలా అన్‌హా వద్దకు చేరుకొని, ఓ అమ్మా! నేను మిమ్ములను సాక్షిగా నిలుపుతూ, ఈ ధాన్యమును, ఆహార పదార్థాలను, సంచులను, ఒంటెలపై కట్టిన తాళ్లను కూడ దైవ మార్గములో ఖర్చు చేస్తున్నాను. తద్వారా నేను నడుచుకుంటూ స్వర్గములోకి ప్రవేశించాలని భావిస్తున్నట్లుగా విన్నవించుకొనిరి. (ఉసదుల్ ఘాబా ఫీ మాఅరుఫతుస్సహాబ సంపుటి 3, పుట 478, అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ ) ( రోషన్ సితారే రచయిత గులాం బారి సైఫ్ గారు, సంపుటి 2, పుట 110-111)

హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి దైవ మార్గములో ఖర్చుచేసిన వివిధ సందర్భములను గూర్చి అనుచరుల జీవిచ చరిత్ర రచించేవారు, అనుచరుల స్థితి గతులను క్రోడీకరించేవారు పొందుపరిచారు. ఉసదుల్ ఘాబాలో ఇట్లు లిఖించబడి వున్నది. అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి దైవ మార్గములో చాలా ఖర్చు చేసేవారు. ఒక్కొకసారి వీరు ఒక్క రోజులోనే ముప్పై మంది బానిసలకు స్వతంత్రము కల్పించేవారు. (రోషన్ సితారే, రచయిత గులాం బారి సైఫ్ గారు సంపుటి 2, పుట 110)

ఒకసారి హజ్రత్ ఉమర్ రజికు కొంత డబ్బు అవసరమొచ్చెను. అప్పుడు వారు హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజిను అప్పు అడిగారు. అందుకు అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి ఓ అమీరుల్ మోమినీన్! మీరు రజి నన్ను ఎందుకు అప్పు అడుగుతున్నారు?. మీరు బైతుల్ మాల్ నుండి కూడ అప్పు తీసుకోవచ్చును కదా? లేదా ఉస్మాన్ రజి లేదా ఆర్థిక స్థోమత వున్నటు వంటి మరెవరి వద్దనైనా తీసుకోవచ్చును కదా అని సలహా ఇవ్వగా, హజ్రత్ ఉమర్ రజి "ఇలా ఎందుకు చేస్తున్నానగా బైతుల్ మాల్ నుండి తీసుకున్నచో నగదు తిరిగి ఇవ్వడాన్ని బహుశా నేను మరచి పోవచ్చును. మరొకరి వద్ద తీసుకున్నచో అతడు నా అధికారం వలన లేదా మరో కారణముగా నైన నగదును అగడక పోవచ్చును. లేదా నేను మరచి పోవచ్చును. కాని నువ్వు నీ నగదును నన్ను తప్పక అడిగి తీసుకుంటావని నాకు తెలుసు. అందుకే నీ వద్ద తీసుకుంటున్నాను" అని సమాధానమిచ్చారు. (అష్ర ముబష్షిర, రచయిత బషీర్ సాజిద్, పుట 882, అల్ బదర్ పబ్లికేషన్స్ లాహోర్) అలా ఇరువురు పరస్పరం నిర్మోహమాటంగా మాట్లాడుకునే వారు. అలా వారికి అవసరమున్నప్పుడు తీసుకునేవారు. మరల తిరిగి ఇచ్చేవారు.

హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి కుమారుడు ఇబ్రాహీమ్ తమ తండ్రి ఆధారముగా ఇలా ఉల్లేఖించారు. ఒకసారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం : ఓ ఇబ్నే ఔఫ్! నువ్వు ధనవంతుడవు. కావున నీవు ప్రాకుకుంటూ స్వర్గములోకి ప్రవేశించెదవు. కావున నీవు పాదాలతో నడుచుకొంటూ స్వర్గములో ప్రవేశించుటకు దైవమార్గములో ఖర్చు చేయుము అని తెలిపారు. హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ తాలా అన్‌హా ఉల్లేఖించిన మొదటి హదీసు ఈ హదీసు ఒకే రకముగా వున్నాయి. అప్పుడు అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి ఓ రసూలుల్లాహ్! దైవ మార్గములో ఏమి ఖర్చు చేయాలని విన్నవించుకొనగా, అందుకు నీ వద్ద ఉన్నదానిలో నుండే ఖర్చు చేయుమని హుజూర్ సల్లం సమాధానమిచ్చారు. అందుకు ఓ రసూలుల్లాహ్ (స)! మొత్తమా? అని మరల అడుగగా, అవును అని సమాధాన మిచ్చారు. మొత్తం ధనాన్ని దైవ మార్గములో ఖర్చు చేయుదుననే సంకల్పంతో హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి అక్కడి నుండి బయలు దేరినారు. కొంత సమయము గడిచిన తర్వాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి రజిని పిలిపించి " నీ కోసం జిబ్రయీల్ ఇట్లు సందేశమును అందించాడు. నువ్వు వెళ్లిపోయిన తర్వాత జిబ్రయీల్ నావద్దకు వచ్చి అబ్దుర్రహ్మాన్ రజితో ఆతిథ్యము నివ్వాలని, పేదలకు ఆహార సామాగ్రిని పంచిపెట్టాలని, యాచకులకు దానము చేయవలెనని, ఇతరుల కంటే తమ బంధువులపై ఖర్చు చేయుటకు అధిక ప్రాధాన్యత నివ్వవలెనని



తెల్పుము, అతడు అలా చేసినచో అతని ధనము పవిత్ర మగును అని చెప్పి వెళ్ళిపోయాడు" అని తెలియజేశారు.(అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 97, మిన్ బని జుహ్రతు బిన్ కలాబ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990) (రోషన్ సితారే, రచయిత గులాం బారి సైఫ్ గారు పుట 112)

పవిత్ర ధనము ఖర్చు చేసినందున అతడు తన పాదాలపై నడుచుకొంటూ స్వర్గములో ప్రవేశించును అనగా ఇదే ఫలితము ఏర్పడును. ఒక సారి వారు రజి తమ ధనములోని అర్ధ భాగము అనగా నాలుగు వేల దిర్హమ్‌లను అల్లాహ్ మార్గములో ఖర్చు చేసినారు. మరొకసారి నలభై వేల దిర్హమ్‌లు, మరొసారి మరో నలభై వేల దిర్హమ్‌లు అల్లాహ్ మార్గములో ఖర్చు చేసినారు. ఒక సారి ఐదు వందల గుర్రాలను దైవ మార్గములో సమర్పించుకొన్నారు. మరొకసారి ఐదు వందల ఒంటెలను దైవ మార్గములో ఇచ్చివేసిరి. (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతుస్సహాబ సంపుటి 3, పుట 478, అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ , దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ ) (రోషన్ సితారే , రచయిత గులాం బారి సైఫ్ గారు సంపుటి 2, పుట111)

హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి కుమారుడు అబూసల్మా ఇట్లు ఉల్లేఖించారు. మా తండ్రి విశ్వాసుల తల్లుల కొరకు ఒక తోటను కేటాయిస్తూ మరణ వాంగ్మూలము నిచ్చారు. ఆ తోట నాలుగు లక్షల దిర్హమ్‌ల విలువ చేయుచుండెను. (రోషన్ సితారే , రచయిత గులాం బారి సైఫ్ గారు సంపుటి 2, పుట119)

హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి 50 వేల దీనార్లను దైవ మార్గములో ఖర్చు చేయాలని వాంగ్మూలము నిచ్చారు. వారి ఆస్తిలో ఒక వెయ్యి ఒంటెలు, మూడు వేల మేకలు, వంద గుర్రాలు గలవు. వీటన్నింటిని బఖీలో మేపేవారు. మదీనా నుండి మూడు మైళ్ల దూరాన ఉత్తరములో జర్ఫ్‌జూ అను ఒక ప్రాంతము గలదు. ఆ ప్రాంతములో హజ్రత్ ఉమర్ రజికు కొంత ఆస్తి గలదు. ఆ ప్రాంతములో వారు మోటల ద్వారా నీళ్లు తోడే 20 ఒంటెలతో వ్యవసాయము చేసేవారు. దాని వల్లనే సంవత్సరం మొత్తానికి కుటుంబమునకు సరిపడే ధాన్యము లభించేది. ఒక కథనములో ఇలా గలదు. గొడ్డళ్లతో పగల గొట్టబడినను పగిలిపోనంత బంగారమును వారు తమ ఆస్తిగా వదిలి వెళ్ళిపోయారు. దానిని పగల గొట్టిన వారి చేతులకు పొక్కుళ్లు పడ్డాయి. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 100-101, అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990)(రోషన్ సితారే , రచయిత గులాం బారి సైఫ్ గారు సంపుటి 2, పుట118) (ఫ్రాంగ్ సీరత్ పుట 87, జవార్ అకాడమి కరాచి 2003)

హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి 31వ హిజ్రి సంవత్సరములో మరి కొందరి దృష్టిలో 32వ హిజ్రి సంవత్సరములో మృతి చెందారని చెప్పుకుంటారు. వారు రజి 72 సం॥ల జీవితాన్ని పొందారు. మరి కొందరు 78 సం॥లు జీవించారని, బఖీ స్వర్గములో సమాధి చేయబడ్డారని పేర్కొన్నారు. హజ్రత్ ఉస్మాన్ రజి వారి అంత్యక్రియ ప్రార్థన చదువించారు. ఒక కథనము ప్రకారము హజ్రత్ జుబైర్ బిన్ అవామ్ రజిఅంత్యక్రియ ప్రార్థన చదివించారు. (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతుస్సహాబ, సంపుటి 4, పుట 293, అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్, దారుల్ ఫికర్ బెహ్రూత్ 1995) ( అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 100, అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ , దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990)

హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి మృతి చెందినప్పుడు హజ్రత్ సాద్ బిన్ మాలిక్ రజి వారి మంచం వద్ద నిలబడి ఇట్లనిరి. వాజబలహు అనగా విచారము! పర్వతము వంటి వ్యక్తి మృతి చెందాడు. హజ్రత్ అలీ రజి ఇట్లనిరి. ఇబ్నె ఔఫ్ రజి ఈ ప్రపంచమును విడిచి పోయిరి. వారు ఈ ప్రపంచములో స్వచ్ఛమైన నీటిని త్రాగి, అపరిశుభ్ర నీటిని వదిలి పెట్టారు. లేదా ఇబ్నె ఔఫ్ రజి మంచి కాలము పొంది, చెడ్డ కాలము రాక ముందే మృతి చెందారు అని అన్నారు. (రోషన్ సితారే, గులాం బారి సైఫ్ గారు, సంపుటి 2, పుట 117)

హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి ముగ్గురు భార్యలను తమ గుర్తుగా విడిచిపెట్టిరి. ప్రతి ఒక్క భార్యకు వారి 8వ భాగముగా ఎనభై ఎనభై వేలు వచ్చినవి. మరొక కథనములో వారికి నాలుగురు భార్యలున్నారని. ప్రతి ఒక్కరికి ఎనభై ఎనభై వేలు వచ్చినవి అని గలదు.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 101, అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

ఇప్పుడు ప్రస్తావించబడుచున్న మరొక అనుచరుని పేరు హజ్రత్ సాద్ బిన్ మఆజ్ రజి. హజ్రత్ సాద్ బిన్ మఆజ్ రజి అన్సార్‌లోని ఔస్ తెగకు చెందిన బనూ అబ్దుల్ అష్‌హల్ కుటుంబానికి చెందిన వారు. వారు ఔస్ తెగకు నాయకునిగా ఉండేవారు. వారి రజి తండ్రి పేరు మఆజ్ బిన్ నూమాన్ కాగా, తల్లి పేరు కబ్షా. తల్లి పేరు కబ్షా బిన్తె రాఫి. వీరు కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరురాలు. హజ్రత్ సాద్ బిన్ మఆజ్ రజిను అబూ అమర్‌గా కూడ పిలుచుకునేవారు. హజ్రత్ సాద్ బిన్ మఆజ్ రజి భార్య పేరు హింద్ రజి బిన్తె సిమాక్ రజి, వీరు కూడ అనుచరురాల్లే. హజ్రత్ హింద్ రజి ద్వారా హజ్రత్ సాద్ బిన్ మఆజ్ కు అమ్రూ, అబ్దుల్లాహ్ అను ఇద్దరు కుమారులు జన్మించారు. హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ ద్వారా హజ్రత్ సాద్ బిన్ ముఆజ్, హజ్రత్ హుసేద్ బిన్ ఉజైర్ ఇస్లాం స్వీకరించారు. అఖ్బ సానియాలో పాల్గొన్న 70 మంది అనుచరులు రాక ముందే హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ మదీనాకు చేరుకొనిరి. వారు రజి మదీనాకు పంపబడ్డారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశము ప్రకారము వారు రజి ప్రజలకు ఇస్లాం సందేశము అందించేవారు. వారికి పవిత్ర ఖుర్‌ఆన్ వినిపించేవారు. హజ్రత్ సాద్ బిన్ ముఆజ్ రజి ఇస్లాం స్వీకరించినప్పుడు బనూ అబ్దుల్ అష్‌హల్‌తో ఇట్లనిరి. మీరు ఇస్లాం స్వీకరించనంత వరకు నేను మీ పురుషులు, స్త్రీలతో మాట్లడను. కావున సభ్యులందరు ఇస్లాంను స్వీకరించారు. అన్సార్‌లోని ఒక వర్గములోని స్త్రీ, పురుషులందరు ఇస్లాం స్వీకరించిన తెగగా బనూ అబ్దుల్ అష్‌హల్ గుర్తింపు పొందెను.

హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి, హజ్రత్ అస్అద్ బిన్ జరారహ్ రజిను హజ్రత్ సాద్ బిన్ ముఆజ్ రజి తన ఇంటికి తీసుకొచ్చారు. ఇద్దరిని అనగా హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి, హజ్రత్ అస్అద్ బిన్ జరారహ్ రజిను తీసుకొచ్చారు. అనంతరం వారిద్దరు హజ్రత్ సాద్ బిన్ ముఆజ్ గృహములోనే ఉంటూ ప్రజలకు ఇస్లాం సందేశము అందించే వారు. హజ్రత్ సాద్ బిన్ ముఆజ్ రజి మరియు హజ్రత్ అస్అద్ బిన్ జరారహ్ రజి ఇద్దరు చిన్నమ్మ పెద్దమ్మ కుమారులు. హజ్రత్ సాద్ బిన్ ముఆజ్ రజి, హజ్రత్ ఉసైద్ బిన్ హుజైర్ రజి కలిసి బనూ అబ్దుల్ అష్‌హల్ విగ్రహాలను పగలగొట్టారు. ఒకే కుటుంబమునకు చెందిన వారైనందున వారు తమ తెగకు చెందిన విగ్రహములన్నిటిని ధ్వంసం చేశారు. అప్పుడు ఆ తెగ వారందరు ఇస్లాంలో చేరినారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సాద్ రజినకు హజ్రత్ సాద్ బిన్ అబీ వఖ్ఖాస్ రజిను సోదరులుగా చేశారు. మరొక కథనము ప్రకారము హజ్రత్ అబూఉబైదహ్ బిన్ అల్‌జర్రాహ్ రజిను సోదరులుగా చేసినట్లు గలదు.

(అత్తబ్ఖాతుల్‌కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 320-321, సఅద్ బిన్ ముఆజ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990) (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతు స్సహాబ, సంపుటి 2, పుట 461, సఅద్

R. Subbarao
MARKETING HEAD
GENESIS AQUA NATURELS
89855 87875, 99494 12352
genesisaquanaturels@gmail.com
#C Block, Flat No. 414,
Madhinagauda,
Hyderabad,
Telangana - 500 050.

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దువా ఆశించువారు: *SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)*

బిన్ ముఆజ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003) ( అల్ అసాబ ఫిత్తమీజుస్సహాబ లి ఇబ్నే హజర్ ఉస్కలాని సంపుటి 3, పుట 70, సఅద్ బిన్ ముఆజ్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1995)

హజ్రత్ సాద్ బిన్ ముఆజ్ రజి ఇస్లాం స్వీకరించిన సంఘటనను ప్రస్తావిస్తు హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు సీరత్ ఖాతమున్నబియ్యీన్‌లో ఇలా వ్రాశారు:

మొదటి బైఅతె అఖ్బ తర్వాత మక్కా నుండి బయలు దేరుతు ఆ పన్నెండు మంది క్రొత్త ముస్లిములు ఎవరైనా ఒక బోధకుణ్ణి మాతో పాటు పంపాలని, తద్వారా వారు మాకు ధర్మము నేర్పింతురు, ఇస్లాం బోధింతరు. ఇంకా అన్యారాధులైన మా సోదరులకు ఇస్లాం సందేశము అందింతురు అని విన్నవించుకున్నారు. అందుకు అబ్దుద్దార్ తెగకు చెందిన ఎంతో వినమ్రులైన నవయువకులు హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజిను హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి వెంట పంపినారు. హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజిను పంపించిరి. ఇస్లాం బోధకులను ఆ కాలములో ఖారి లేదా ముఖ్రి అని పిలిచేవారు. ఎందుకనగా వారు అధికముగా పవిత్ర ఖుర్ఆన్‌ను వినిపించే వారు. ఇస్లాం ప్రచారమునకు ఈ విధానమే అతి పెద్ద సాధనంగా ఉపయోగపడేది. అందుకే ముస్అబ్ రజి కూడ ప్రచారకులుగా యస్రబ్‌కు చేరుకున్నప్పుడు ముఖ్రి అని పిలువ బడ్డారు.

ముస్అబ్ బిన్ ఉమైర్ రజి మదీనాకు చేరకొని అస్అద్ బిన్ జరారహ్ రజి గృహములో విడిది చేశారు. బహుశ ఈ సంఘటనలోని కొంత భాగము నేను ముస్అబ్ బిన్ ఉమైర్ రజి ప్రస్తావనలో చెప్పినాను. కాని ఇక్కడ కూడ చెప్పవలసి ఉంది. మదీనాలో అందరికంటే ముందు ఇస్లాం స్వీకరించిన అస్అద్ బిన్ జరారహ్ రజి గృహములో ముస్అబ్ బిన్ ఉమైర్ రజి నివాసమేర్పర్చుకున్నారు. అస్అద్ బిన్ జరారహ్ రజి కూడ చాలా విధేయులు, ఎంతో పలుకుబడి గల ధర్మమూర్తులు. కావున అస్అద్ రజి గృహమునే ముస్అబ్ రజి ప్రచార కేంద్రముగా చేసుకున్నారు. ఆపై తమ బాధ్యతలను నిర్వర్తించుటలో తలమునకలైనారు. మదీనాలో ముస్లిములకు మూకుమ్మడిగా జీవించు అవకాశము లభించినది. పైగా వారికి శాంతియుత వాతావరణము కూడ అందుబాటులో ఉన్నది. అందుకే అస్అద్ బిన్ జరారహ్ రజి ప్రతిపాదన మేరకు హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజికు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జుమా నమాజ్ చదువించుటకు కూడ అనుమతినిచ్చారు. ఈ విధంగా ముస్లిముల సామాజిక జీవితము ప్రారంభమయ్యెను. అల్లాహ్ తఆలా కరుణించినందున కొద్ది రోజులలోనే మదీనాలో ప్రతి ఇంట్లో ఇస్లాంను గూర్చి చర్చించు కోవడం మొదలు పెట్టారు. కొన్ని సందర్భములలో మొత్తం తెగవారందరు ఒకే రోజు ఇస్లాంలో చేరెవారు. బనూ అబ్దుల్ అషహ్‌ల్ తెగ కూడ ఇదే తరహాలో ఒకే రోజు సంయుక్తంగా ఇస్లాంలో ప్రవేశించినది. ఈ తెగ అన్సార్‌లోని ఔస్ వర్గములో ఒక ప్రత్యేక భాగము. ఈ తెగ నాయకుని పేరు సాద్ బిన్ ముఆజ్ రజి. వీరు బనూ అబ్దుల్ అషహ్‌ల్ తెగకు మాత్రమే గొప్ప నాయకులుగా కాకుండా ఔస్ తెగ మొత్తానికి కూడ నాయకులుగా కొనసాగుచున్నారు.

మదీనాలో ఇస్లాం చర్చ మొదలైనప్పుడు సాద్ బిన్ ముఆజ్ రజికు ఈ విషయము నచ్చలేదు. వారు దానిని అడ్డుకొనుటకు ప్రయత్నించారు. సాద్ బిన్ ముఆజ్ ఇంకా ఇస్లాంలో చేరకముందు వారు నాయకులైనందున మదీనాలో ఇస్లాం వ్యాపించుటను ఇష్ట పడలేదు. కాని అస్అద్ బిన్ జరారహ్ రజితో వారికి దగ్గరి బంధుత్వముండెను. చిన్నమ్మ పెద్దమ్మ కుమారులు. అస్అద్ రజి ఇస్లాంలో చేరినారు. పరస్పరం బంధువులలో ఏదేని వివాదము తలెత్తకూడదని సాద్ బిన్ ముఆజ్ రజి నేరుగా జోక్యము చేసుకునే వారు కాదు. కావున వారు రజి తమ మరొక బంధువు ఉసైద్ బిన్ అల్ హుజైర్ రజితో ఇట్లనిరి. అస్అద్ బిన్ జరారహ్ రజి వలన నేను కొంచెం సంకోచిస్తున్నాను. కాని నువ్వు వెళ్లి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కా నుండి పంపిన ప్రచారకుడైన ముస్అబ్ రజిను అడ్డుకొనుము. మదీనాలోని మా ప్రజలలో ఈ అధర్మమును ప్రచారము చేయకూడదని చెప్పుము. ఇది మంచి పద్ధతి కాదని అస్అద్ రజికు చెప్పుము అని ప్రోత్సహించెను. ఉసైద్ కూడ బనూ అబ్దుల్ అషహ్‌ల్ రజి కూడ వారి తెగలోని విశిష్ట నాయకులలో ఒకరు. బుఆస్ యుద్ధములో మొత్తం ఔస్ తరపున వారి తండ్రి నాయకులుగా వ్యవహరించారు. ఈ యుద్ధంను గూర్చి కూడ ఇంతకు ముందు ప్రస్తావించడం జరిగింది. ఈ యుద్ధము ఇస్లాం కంటే పూర్వము ఔస్ మరియు ఖజ్రజ్ తెగల మధ్య సంభవించినది.

మొత్తానికి సాద్ బిన్ ముఆజ్ రజి తర్వాత తమ తెగలో ఉసైద్ బిన్ హుజైర్ రజి కూడ మంచి పలుకుబడిని కలిగి ఉండేవారు. కావున సఅద రజి చెప్పినందున వారు ముస్అబ్ బిన్ ఉమైర్ రజి, అస్అద్ బిన్ జరారహ్ రజివద్దకు వెళ్లి ముస్అబ్ రజిను ఉద్దేశించి ఆగ్రహంతో "నువ్వు మా ప్రజలను ఎందుకు మార్గభ్రష్టులుగా చేస్తున్నావు. ఈ పనిని విడిచి పెట్టుము, లేనిచో బాగుండదు" అని హెచ్చరించారు. ముస్అబ్ రజిఏదో ఒక సమాధానము ఇవ్వక ముందే అస్అద్ రజి నెమ్మదిగా ముస్అబ్ రజి తో " వీరు తమ తెగలో చాలా మంచి పలుకుబడి కలిగివున్న నాయకులు. వీరితో ఎంతో మర్యాదగా, నిర్మలముగా మాట్లాడవలెను" అని అనెను. అందుకు ముస్అబ్ రజి ఎంతో గౌరవముగా, ప్రేమపూర్వకముగా ఉసైద్‌తో "మీరు కొపగించుకోకండి. దయచేసి కొంచెం సేపు కూర్చొని మనశ్శాంతితో సంయమనం పాటిస్తు మా మాటలను వినండి. అనంతరం మీరొక అభిప్రాయానికి రండి" అని విన్నవించుకొనిరి. ఉసైద్ రజి వారి సలహాలను సముచితముగా భావించి వారి వద్ద కూర్చున్నారు. ముస్అబ్ రజి వారికి పవిత్ర ఖుర్ఆన్‌ను చదువి వినిపించారు. ఆపై ఎంతో ప్రేమగా ఇస్లామీయ బోధనలను గూర్చి వారికి అవగాహన కల్పించారు. వాటి గొప్ప ప్రభావం వలన ఉసైద్ రజి అక్కడికక్కడే ముసల్మానుడైనాడు. ఆ తరువాత అతడు "నాతో పాటు మరొక వ్యక్తి కూడ ఉన్నాడు. ఒకవేళ అతడు విశ్వసించినచో మా తెగ వారందరు కూడ ముసల్మానులవుతారు. అతడే నన్ను ఇక్కడికి పంపినాడు అని తెల్పి, మీరు ఇక్కడే ఉండండి. నేను అతడిని ఇక్కడికి పంపిస్తాను "అని చెప్పి ఉసైద్ అక్కడి నుండి లేచి వెళ్ళిపోయారు. ఒక కారణంను చూపిస్తూ సఅద్ బిన్ ముఆజ్ రజిను ముస్అబ్ బిన్ ఉమైర్ రజి మరియు అసద్ బిన్ జరారహ్ రజి వద్దకు పంపినాడు. సఅద్ బిన్ ముఆజ్ రజి వారి వద్దకు చేరుకొని ఎంతో కోపంగా అసద్ బిన్ జరారహ్‌తో "చూడు అసద్, నీవు ఈ బంధుత్వంను అడ్డుపెట్టుకొని ప్రయోజనం పొందాలని చూస్తున్నావు. నాతో ఉన్నటు వంటి బంధుత్వం వలన స్వలాభాపేక్షను ఆశిస్తున్నాను. ఇది మంచి పద్ధతి కాదు" అని అసద్ రజిను హెచ్చరించెను. అప్పుడు ముస్అబ్ రజి ఇంతకు ముందు వలే వారి కోపాన్ని కూడ ప్రేమతో చల్లార్చినారు. హజ్రత్ ముస్అబ్ రజి మక్కా నుండి వచ్చినటు వంటి ముబల్లిఘ్. వారితో ఎంతో ప్రేమగా మాట్లాడినారు. ముస్అబ్ రజి ముందుగా వారితో: మీరు కొద్ది సేపు ఇక్కడ కూర్చొని నేను చెప్పునట్టి విషయాలను శ్రద్ధగా వినండి. వాటిలో ఏదేని అభ్యంతరకరమైన అంశం ఉన్నచో నిశ్చయముగా దానిని మనం తొలిగించు కుందాము " అని సలహా ఇచ్చారు. అందుకు సఅద్ రజి కూడ వీరి సలహా సముచితముగానే ఉన్నదని భావించి తన బర్చిని ఆనుకొని అక్కడే

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
అన్ని కంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.

**ఇమామ్ వాఖ్యములు**

మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 2016)

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

కూర్చుండి పోయారు. ఒక బర్చి ఎల్లప్పుడు వారి చేతిలోనే ఉంటుంది. వారు ఎల్లప్పుడు తన ఆయుధమును చేత పట్టుకొనే తిరుగుతుండేవారు. ముస్అబ్ రజి ముందుగా పవిత్ర ఖుర్ఆన్ పారయణంను ఎంతో మధురముగా చదివి వినిపించారు. ఆపై మనస్సును హత్తుకునే విధముగా ఇస్లామీయ బోధనలను విడమర్చి చెప్పారు. అలా ఎక్కువ సమయం గడవక ముందే హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు ఇలా వ్రాసారు: ఈ విగ్రహం కూడ కరిగిపోయింది. అనగా వారి మనస్సు కూడ కరిగిపోయింది. వారిపై కూడ ఇస్లామీయ బోధనలు ప్రభావం చూపసాగాయి. అలా సఅద్ రజి సాంప్రదాయ బద్ధముగా స్నానము చేసి వచ్చి కలిమయే షహాదత్ చదువినారు. ఆ తరువాత సఅద్ రజి మరియు ఉసైద్ బిన్ హుజైర్ రజి ఇరువురు కలసి తమ తెగ వారి వద్దకు వెళ్ళారు. అక్కడ సఅద్ రజి వారితో ఒక ప్రత్యేకమైన అరబి విధానంలో " ఓ బని అబ్దుల్ అష్అల్ ! మీరు నన్ను ఏ విధముగా భావిస్తున్నారు?" అని ప్రశ్నించగా, అందుకు తెగ వారందరు ముక్త కంఠముతో "మీరు మా నాయకులు, నాయకుల కుమారుడైన నాయకుడివి. మీ విషయంలో మాకు పూర్తి నమ్మకం గలదు " అని సమాధాన మిచ్చారు. అప్పుడు సఅద్ రజి మరల వారితో మీరు అల్లాహ్ను మరియు అతని ప్రవక్తను విశ్వసించనంత వరకు మీకు నాకు ఎలాంటి సంబంధము లేదు అని తెలిపెను. ఆ తరువాత ప్రచార కార్యక్రమము కూడ ప్రారంభించెను. ఆ తరువాత వారికి సఅద్ రజి ఇస్లాం యొక్క విధి విధానాలను తెలియజేయడం జరిగింది. అనగా తమ తెగ వారికి ఇస్లాం విధి విధానాలను గూర్చి, ఇస్లాం బోధనలను గూర్చి తెలియజేయడం జరిగింది. అలా ఆరోజు సాయంత్రం కాకముందే అనగా ఇంకా చీకటి పడక ముందే, సాయంత్రం కన్న ముందే ఆ తెగ వారందరు ఇస్లాంను స్వీకరించారు. అలా సఅద్ రజి మరియు ఉసయ్యద్ రజి ఇరువురు కలసి తమ తెగలో ఉన్నటు వంటి విగ్రహాలన్నింటిని తీసి బయట పడేశారు.

ఆ రోజు ముసల్మానులైన సఅద్ బిన్ ముఆజ్ రజి మరియు ఉసయ్యద్ బిన్ హుజైర్హ్ రజిలు ఇరువురు అత్యుత్తమ అనుచరులుగా గుర్తించబడ్డారు. హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఈ విధముగా వ్రాస్తున్నారు: నిస్సందేహముగా అన్సార్లలో హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ రజికు ఒక ప్రత్యేక స్థానము ఏర్పడింది. వారు రజి ఒక గొప్ప స్థాయిని కల్గి ఉన్నార నుటలో ఎలాంటి సందేహము లేదు. ప్రత్యేకించి మక్కా నుండి ప్రస్థానం చేసి వచ్చిన అనుచరులలో హజ్రత్ అబూబకర్రజికు ఉన్నటు వంటి గొప్ప స్థానము సఅద్ బిన్ ముఆజ్ రజికు అన్సార్లలో గలదు. ఈ నవయువకుడు చాలా స్వచ్ఛత గలవాడు. ఎంతో విధేయుడు. ఇస్లాం మరియు ఇస్లాం స్థాపకుల విషయంలో ప్రాణాలు అర్పించు స్థాయికి చేరుకున్నాడు. పైగా అతడు తన తెగలోనే నాయకులందరికి ముఖ్య నాయకుడు, ఎంతో చురుకైనవాడు. ఇస్లాంలో కేవలం కొందరు అనుచరులకు మాత్రమే లభించునట్టి ఒక గొప్ప మరియు ప్రత్యేక స్థానము వారికి లభించినది. అంతగొప్ప అనుచరుడు నిండు యవ్వనంలో మృతి చెందినప్పుడు, అతని మరణం వలన నిస్సందేహముగా ఆకాశంలో ఉన్నటువంటి కరుణామయుడి సింహాసనమే చలించి పోయిందని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారు. అలా చలించడం సఅద్ రజి ఔనత్యానికి నిదర్శనము, సాక్ష్యం. వారు నిండు యవ్వనంలోనే మృతి చెందారు.

మొత్తానికి ఔస్ మరియు ఖజ్రజ్ తెగలలో ఇస్లాం చాలా వేగంగా వ్యాపించసాగింది. యూదులు భయాందోళనలతో కూడిన దృష్టితో ఈ వ్యాప్తిని చూసేవారు. ముందు ముందు ఏం జరుగబోతుందో దేవుడికే తెలియాలి అని మనస్సులోనే మదనపడేవారు.

(సీరత్ ఖాతమున్నబీయ్యీన్, రచయిత హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఎం.ఏ, పుట 224-227) ( ఫ్రాంగ్ సీరత్ పుట 60, జవార్ అకాడమి కరాచి, 2003)

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు సీరత్ ఖాతమున్నబీయ్యీన్లో మరొక చోట ఈ విధముగా వ్రాసారు: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు చేరుకొని చాలా రోజులు గడవక ముందే మీరు ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) కు ఇచ్చినటు వంటి అభయంను తిరిగి వెనుకకు తీసుకోండి. లేనిచో మీకు మంచి జరుగదు అని ఖజ్రజ్ తెగకు చెందిన నాయకుడైన అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్కు మరియు అతని మిత్రుల పేరుతో మక్కాకు చెందిన ఖురైష్ల నుండి ఒక హెచ్చరికతో కూడిన లేఖ రావడం జరిగింది. ఆ లేఖలోని పదాలు ఈ విధముగా గలవు.

మీరు మా వ్యక్తి అయినా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఆశ్రయం కల్పించారు. మేము దేవుని ప్రమాణపూర్తిగా తెల్పుచున్నాము. మీరు అతనికి సహకరించకుండా అతనితో పోరాడండి లేదా చివరికి అతనిని మీ నగరం నుండైన పంపించి వేయండి. లేనిచో మేము మా సైన్యాన్ని తీసుకొని మీపై దాడి చేయుదుము. మీ పురుషులందరిని హతమార్చి మీ స్త్రీలను ఆధినపర్చుకొని వారిని మా కొరకు సమ్మతీలను చేసుకుంటాము.

మదీనాలో ఈ లేఖ చేరగానే ముందు నుండే ఇస్లాం పట్ల ద్వేషానురాగాలను మరియు ఇస్లాం మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల వారి మనస్సులో ఈర్ష్యను పెంచుకుంటున్న మనస్థత్వం గల అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్ మరియు అతని మిత్రులు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో యుద్ధం చేయుటకు సన్నహాలు ప్రారంభించారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈ విషయం తెలియగానే వెంటనే హుజూర్ (స)వారిని కలిసారు. ఆపై వారికి " ఒకవేళ మీరు నాతో యుద్ధం చేసినచో అది మీకే నష్టమును కల్గించును అని, ఎందుకనగా మీరు మీ సోదరులతో, మిత్రులతోనే పోరాడవలసి వస్తుందని " నచ్చజెప్పుటకు ప్రయత్నించారు. ముసల్మానులైన వీరు మీ తెగలకు చెందినవారే. మీ నగరానికి చెందిన వారే. మీరు యుద్ధం ప్రారంభించినచో వీరే నా తరుపున మీతో యుద్ధం చేయుదురు. అనగా ఔస్ మరియు ఖజ్రజ్ తెగలకు చెందిన వారు. వారు తప్పకుండా నాకు సహాయంగా నిలుస్తారు అని తెలిపారు. మరల హుజూర్ (స) వారికి " మీరు నాతో యుద్ధం చేయడమనగా మీ సోదరులతో, మీ కుమారులతో, మీ తండ్రులతోనే మీరు యుద్ధం చేసినవారగుదురు. కావున ఇది మీకు మంచిదా? కాదా? అనే విషయాన్ని మీరే ఆలోచించుకోండి" అని మరల నచ్చజెప్పారు. అబ్దుల్లాహ్ మరియు అతని మిత్రులు అప్పటి వరకు పరస్పరం వారు చేసుకున్న బుఆస్ యుద్ధం వలన వారికి జరిగిన నష్టాన్ని ఇంకా వారు మర్చిపోనందున, ఆ యుద్ధం వలన వారికి చాలా ఘోరమైన నష్టము వాటిల్లినందున, మరల పరస్పరం యుద్ధం చేయవలసి వస్తుందని భావించి వారు తమ సంకల్పాన్ని విరమించుకున్నారు.

అలా ఖురైష్ల ఎత్తుగడ నిర్వీర్యమైనందున వారు కొంత కాలం తరువాత ఇలాంటి హెచ్చరికతో కూడిన మరొక లేఖను మదీనాలో ఉన్నటు వంటి యూదులకు కూడ వ్రాసారు. మొత్తానికి ఖురైష్లు ఏ విధముగానైన ఇస్లాంను ఈ భూమండలంపై లేకుండా చేయాలని పట్టుబట్టారు. ప్రపంచములో ఇస్లాం పేరునే లేకుండా చేయాలని చూశారు. ముసల్మానులు మక్కాలో వారి దౌర్జన్యంను తట్టుకోలేక ఎబిసీనియా వైపు ప్రస్థానం చేశారు. మొదటి ప్రస్థానం ఎబిసీనియా వైపు చేసినప్పుడు అవిశ్వాసులైన ఖురైష్లు వారిని వెంబడించారు. ఇలా ప్రారంభ కాలం


**ఇమామ్ వాక్యములు**

"ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాధించరు"
(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)

దుఆ ఆశించువారు: *Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)*

**ఇమామ్ వాక్యములు**

"ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసాదించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును"
(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344)

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

నుండే వారు ఈ ప్రయత్నంలోనే నిమగ్నమై ఉన్నారు. అంతేగాకుండా సత్య స్వభావికుడైన నజాషిపై ఒత్తిడి తీసుకవచ్చి ఆ పీడిత ముసల్మానులను తిరిగి మక్కాకు చెందిన ఖురైష్‌లకే అప్పగించేలా చేయు ప్రయత్నంలో వారు తమ శక్తి సామార్థ్యములన్నింటిని వెచ్చించేవారు. తరువాత కాలంలో ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కా నుండి ప్రస్థానం చేసి మదీనాకు చేరుకున్నప్పుడు మక్కాకు చెందిన ఖురైష్‌లు హుజూర్ (స)ను వెంబడిస్తూ, వారి (స)ని బంధించుటకు అనేక రకాలుగా ప్రయత్నాలు చేశారు. ఇందుకు ఏ చిన్న అవకాశంను కూడ వదిలి పెట్టలేదు. అంది వచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకుంటూ వారు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంను మరియు ఇస్లాంను నామరూపాలు లేకుండా చేయాలని ప్రయత్నించారు. కాని వారి ప్రయత్నాలు ఏమాత్రం ఫలించలేదు. పైగా ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి (స) అనుచరులు మదీనాకు ప్రస్థానం చేసిన తరువాత, మదీనాలో ఇస్లాం వేగంగా వ్యాపించడంను చూసిన ఖురైష్‌లు ఏ విధముగానైన మదీనా వారిని రెచ్చగొట్టించి, వారితో ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి(స) అనుచరులతో యుద్ధం చేయించాలని లేదా చివరికి వారికి కల్పించినటు వంటి ఆశ్రయం నుండి వైదొలిగింపజేసి వారిని మదీనా నుండి పంపించేటట్లు చూడాలని వారు మదీనా వారికి హెచ్చరికలతో కూడిన లేఖలు వ్రాయడం ప్రారంభించారు. హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు మరల ఇలా వ్రాసారు: ఖురైష్‌ల ఈ లేఖ వలన అరబ్‌లో ఉన్నటువంటి ఒక ఆచారమును గూర్చి మనకు తెలుస్తుంది. అదేమనగా అరబ్‌లు యుద్ధాలలో తమ శత్రువులైన పురుషులందరిని హతమార్చి వారి స్త్రీలను వశపర్చుకునేవారు. ఆపై వారిని తమకు సమ్మతీలుగా చేసుకునే వారు. కాని ముసల్మానుల విషయంలో మాత్రం వీరి వ్యవహారము అంతకు మించి ఇంకా భయంకరముగా ఉండేది. ఎందుకనగా ఈ శిక్షలను అనగా వారు పురుషులను హతమార్చి, మహిళలను వశపర్చుకోవడం వంటి వాటిని వారు కేవలం ముసల్మానులకు అశ్రయం కల్పించిన వారి పట్ల అమలు చేయుటకు సిద్ధముగా ఉన్నచో మరి స్వయముగా ముసల్మానులనే శిక్షించదలచినచో ఎంత కఠినముగా శిక్షించాలని భావించారో ఆలోచించాలి. మొత్తానికి మక్కాకు చెందిన ఖురైష్‌లు వ్రాసిన ఆ లేఖ, ఏదో వారి తాత్కాలిక విద్వేషము వలన వ్రాసిన లేఖ కాదు. అది ముసల్మానులను శాశ్వితముగా అశాంతికి గురి చేయుటకు నిర్ణయించుకున్నటు వంటి ఒక కుట్ర, ఇస్లాంను ప్రపంచములో నుండి నామరూపాలు లేకుండా చేయుటకు పాల్పడినటు వంటి ఒక కుట్ర. ఈ క్రమంలోనే హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌లో ఈ విధముగా వ్రాసారు:

ఒక చారిత్రాత్మక ఘట్టమును వారు వ్రాస్తున్నారు. ఈ ఘటన మక్కావారి రక్త పిపాసపు ఉత్సాహాన్ని తెలియజేస్తుంది. ఆ ఘటన ఇలా గలదు. దీనిని బుఖారి షరీఫ్ కథనము కూడ బలపరుస్తుంది. ప్రస్థానం చేసిన కొన్ని రోజుల తరువాత ఔస్ తెగకు చెందిన ముఖ్య నాయకుడు సఅద్ బిన్ ముఆజ్ ముసల్మానుడైనాడు. వారు ఉమ్రా చేయాలనే ఉద్దేశంతో మక్కాకు వెళ్ళారు. ఆపై మూర్ఖత్వపు కాలపు తన పురాతన మిత్రుడు మరియు మక్కా నాయకులలో ఒకరైన ఉమయ్య బిన్ ఖలఫ్ వద్ద బస చేసెను. ఒకవేళ వారు ఒక్కరే ఉమ్రా కొరకు ఖాన కాబా వద్దకు వెళ్ళినచో మక్కా వారు తప్పకుండా వారిని ఏదో విధముగా ఆటపట్టిస్తారని ముందుగానే సఅద్ రజి గ్రహించారు. అందుకే వారు రజి ఈ విపత్తు నుండి బయటపడుటకు ఉమయ్యతో నేను ఖాన కాబాను సందర్శించుకొని ప్రదక్షణాలు చేయాలను కుంటున్నాను. కావున నీవు నన్ను ఏకాంత వేళలో అక్కడ ఎవరు లేని సమయంలో నన్ను తీసుకెళ్ళి శాంతియుత వాతవరణంలో నాకు ఉమ్రా చేయు అవకాశమును కల్పించుము. తద్వారా నేను నా పనిని ముగించుకొని క్షేమముగా తిరిగి వెళ్ళగలను అని తన అభిప్రాయమును వెల్లడించెను. అందుకు ఉమయ్య బిన్ ఖలఫ్ మధ్యాహ్న సమయంలో సాధారణముగా ప్రజలు తమ తమ గృహాలలో విశ్రాంతి తీసుకుంటారని భావించి సఅద్ రజిను తీసుకొని కాబా వద్దకు చేరుకున్నారు. కాని అనుకోకుండా ఆ సమయంలోనే అబూ జహల్ కూడ అక్కడికి చేరుకున్నాడు. అతని చూపు సఅద్‌రజి పై పడగానే అబూ జహల్ కన్నులలో రక్తం తిరుగసాగింది. కాని తన కోపాన్ని అణుచుకొని ఉమయ్యతో ఓ అబూ సుఫ్యాన్! నీతో ఉన్నటు వంటి ఈ వ్యక్తి ఎవరు? అని ప్రశ్నించెను. అందుకు ఉమయ్య వీరు ఔస్ తెగ నాయకులైన సఅద్ బిన్ ముఆజ్ రజి అని తెల్పినారు. అందుకు అబూ జహల్ ఎంతో కోపంతో సఅద్ రజితో ఇలా అన్నాడు: మీరు (నవూజ్‌బిల్లాహ్) మా ధర్మంను వీడిన ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఆశ్రయం కల్పించి శాంతియుత వాతవరణంలో మక్కాలో ఖాన కాబా ప్రదక్షణలు చేయగలరా?, పైగా మీరు ఆ వ్యక్తికి అనగా ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు రక్షణ కల్పిస్తామని మరియు సహాయ సహకారములు అందిస్తామని భావించు చున్నారా?. దేవుని ప్రమాణంగా తెల్పుచున్నా ఒకవేళ అబూ సుఫ్యాన్ నీతో లేనిచో నీవు మా నుండి తప్పించుకొని క్షేమముగా తిరిగి నీ కుటుంబ సభ్యుల వద్దకు చేరుకోగలవా? అని హెచ్చరించసాగెను. సఅద్ బిన్ ముఆజ్ రజి వాస్తవానికి విపత్తుల నుండి దూరముండుటకు ప్రయత్నించే వారు. కాని వారిలో కూడ నాయకత్వ రక్తమే ప్రవహిస్తున్నది. పైగా మనస్సులో విశ్వాసపు ఉత్సాహాకత ఉరుకలేస్తుంది. అందువలనే వారు ఎంతో గాంభీరముగా ఇలా సమాధానమిచ్చారు. దేవుని ప్రమాణం! ఒకవేళ నీవు మమ్ములను కాబా ప్రదక్షణల నుండి అడ్డుకున్నచో మేము కూడ మిమ్ములను మీ సిరియా ప్రయాణ మార్గంలో మిమ్ము అడ్డుకుంటాము. మేము కూడ ఆ మార్గములో కూర్చొని మీకు వ్యతిరేకముగా అనేక రకాల చర్యలు చేపట్టి మీకు కూడ శాంతి లేకుండా చేయుదుము అని సఅద్ రజి కూడ అంతే ధీటుగా సమాధానము ఇచ్చారు. ఉమయ్య సఅద్ రజి సమాధానమును విన్న తరువాత సఅద్ రజి! నీవు ఇలా ఈ ప్రాంత నాయకుడైన అబుల్ హకమ్‌తో అలా అమర్యాదగా మాట్లాడకూడదు. అబుల్ హకమ్ వాస్తవానికి అబూ జహల్ యొక్క పేరు. మక్కావారు అతనిని అబుల్ హకమ్ అని పిలుచుకునే వారు. మక్కాకు నాయకుడు కూడ. కావున అతని ముందు ఇలా గట్టిగట్టిగా మాట్లాడకూడదు అని అన్నారు. ఉమయ్య సలహాలు విన్న తరువాత సఅద్‌రజి ఆవేశంతో ఉమయ్యతో అంతే ఆవేశంతో ఇలా అన్నారు. ఉమయ్య నీవు ఈ విషయంలో జోక్యం చేసేకోకుము. దేవుని ప్రమాణం! నీవు ఒక రోజు తప్పకుండా ముసల్మానుల చేతిలో హతమవుతావని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన భవిష్యవాణి ఇంకా నాకు గుర్తున్నది అని తెలిపెను. అనగా ఉమయ్య ముసల్మానుల చేతులో హతుడగును. ఈ వార్తను విన్న తరువాత ఉమయ్య బిన్ ఖలఫ్ తీవ్ర ఆందోళనకు గురైనారు. తరువాత ఇంటికి చేరుకొని సఅద్ రజి తెల్పిన విషయాన్ని తన భార్యకు వినిపించాడు. ఆపై దేవుని ప్రమాణం! నేను ఇకపై ముసల్మానులకు వ్యతిరేకముగా పోరాడుటకు మక్కా నుండే బయటికి వెళ్ళను అని వాగ్దానం చేశాడు. ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏదేని విషయం తెల్పినచో అది తప్పకుండా పూర్తి అవుతుందనే నమ్మకం వారికి గలదు. కావున తన విషయంలో కూడ ఆ భవిష్యవాణి పూర్తి అవుతుందని భావించసాగెను. కాని దైవ నిర్ణయము ఒక రోజు తప్పకుండా పూర్తి కావలసి యుండెను. బదర్ యుద్ధం కొరకు ఉమయ్యకు తప్పని పరిస్థితులలో మక్కా నుండి బయటికి వెళ్ళవలసి వచ్చెను. అలా అతడు ముసల్మానుల చేతులో హతమై తన అవిశ్వాస పాపపు ఫలమును పొందెను. హ్రజత్ బిలాల్ రజి ఇస్లాం స్వీకరించి నందున ఈ ఉమయ్యే వారిపై చాలా దౌర్జన్యం చేసేవాడు.

(సీరత్ ఖాతమున్నబీయ్యీన్ రచయిత రాజకుమారులు హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ గారు, పుట 280-282)

సహి బుఖారికి చెందిన ఒక కథనము ఈ విధముగా గలదు: హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ రజి ఇలా ఉల్లేఖించారు. హ్రజత్ సఅద్ బిన్ ముఆజ్ రజి ఉమ్రా సంకల్పంతో మక్కాకు వెళ్ళారు. హ్రజత్ అబ్దుల్లాహ్ రజి మరల ఇలా తెల్పినారు: వారు మక్కాలోని ఉమయ్య బిన్ ఖలఫ్ అనగా అబూ సుఫ్యాన్ వద్ద బస చేశారు. ఇరువురి మధ్య పాత పరిచయాలు గలవు. మదీనా వచ్చినచో ఉమయ్య హ్రజత్ సఅద్ రజి వద్ద బస చేసేవాడు. కావున సఅద్ రజి ఉమ్రా చేయాలని సంకల్పించు కున్నప్పుడు కూడ ఉమయ్య ఇంట్లోనే బస చేయాలని భావించెను. తద్వారా శాంతియుత వాతవరణంలో ఉమ్రా చేయాలని తలిచెను. ఉమయ్య సిరియాకు వెళ్ళిన ప్రతిసారి మదీనాకు వెళ్ళేవారు. ఆపై సఅద్ రజి ఇంట్లో బస చేసేవాడు.

అలా వారికి పురాతన అనుబంధము గలదు. ఉమయ్య మదీనా వచ్చినప్పుడు సఅద్ రజి ఇంట్లో బస చేసేవాడు, కావున సఅద్ రజి కూడ ఉమయ్య ఇంట్లో బస చేయాలని భావించారు. ఉమ్రా చేయాలనే తన అభిప్రాయమును వెల్లడించిన సఅద్ రజితో ఉమయ్య "ప్రస్తుతం ఇంట్లోనే ఉండుము. మధ్యాహ్నా సమయంలో ప్రజలు ఇండ్లలో ఉంటారు. కావున అప్పుడు కాబా ప్రదక్షణలు చేయవచ్చును" అని అన్నాడు. కథకుడు మరల ఇలా తెలిపెను. హజ్రత్ సఅద్ రజి ప్రదక్షణలు చేస్తున్న సమయంలో అబూ జహల్ అక్కడికి చేరుకొని ఇతడు ఎవరు? అని ప్రశ్నించెను. అబూ జహల్ అక్కడికి చేరుకొని ప్రదక్షణలు చేస్తున్న సఅద్ రజిను ఎవరు నీవు? అని ప్రశ్నించెను. అందుకు నేను సఅద్ రజిను అని సమాధాన మిచ్చెను. సఅద్ రజి స్వయముగా సమాధానమిచ్చెను. అందుకు అబూ జహల్ మీరు ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)కు మరియు అతని అనుచరులకు ఆశ్రయం కల్పించి ప్రశాంతముగా ఖాన కాబా ప్రదక్షణలు చేయుదురని భావిస్తున్నారా?అని ప్రశ్నించెను. అందుకు హజ్రత్ సఅద్ రజి అవును అని సమాధాన మిచ్చారు. మరల కథకుడు ఇలా అన్నారు. అలా వారు ఒకరినొకరు దూషించుకున్నారు. ఆ సమయంలో ఉమయ్య హజ్రత్ సఅద్ రజితో అబుల్ హకమ్‌తో ఇలా గట్టిగా మాట్లాడకుము. ఎందుకనగా అతడు ఈ మక్కా వారికి నాయకుడు. అందుకు హజ్రత్ సఅద్ రజి అబూజహల్‌తో ఇట్లన్నారు: దేవుని ప్రమాణం! ఒకవేళ మీరు నన్ను కాబా ప్రదక్షణలు చేయకుండా అడ్డుకున్నచో మేము కూడ మీ సిరియా వ్యాపారంలో అటంకములను కల్గిస్తాము. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ రజి ఇలా తెల్పినారు: ఇది విన్న తరువాత ఉమయ్య హజ్రత్ సఅద్ రజితో నీవు అబుల్ హకమ్‌తో గట్టిగట్టిగా మాట్లాడకుము అని వారించసాగెను. హజ్రత్ సఅద్ రజిఉమయ్యతో ఆవేశంతో ఇలా అన్నారు. మమ్ములను ఈ విషయంలో వదిలి వేయుము. అబూ జహల్‌ను మరియు నన్ను మాట్లాడుకోనివ్వుము. ఆ తరువాత ఉమయ్యతో ఇలా అన్నారు. నేను ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పుచుండగా విన్నాను. ఇతడే నీ మరణానికి కారకుడగును అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినారని ఉమయ్యతో అన్నారు. అనగా నీ మరణానికి అబూ జహలే కారకుడు అగునని తెలిపెను. ఉమయ్య నా మరణానికా? అని ప్రశ్నించెను. అందుకు హజ్రత్ సఅద్ రజి అవును అని సమాధానమిచ్చెను. ఇది విని ఉమయ్య " దేవుని ప్రమాణం! ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అబద్దము పలుకడు " అని తెలిపెను. ఆపై అతడు తన భార్య వద్దకు వెళ్ళి నా యస్రబ్ సోదరుడు నాతో ఏమన్నాడో నీకు ఆ విషయం తెలుసునా? అని అడిగెను. అందుకు ఆమే ఏమన్నాడు? అని ప్రశ్నించెను. అందుకు ఉమయ్య "అబూ జహలే నా మరణానికి కారకుడు అగునని ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా విన్నానని నా సోదరుడు తెల్పినాడు" అని చెప్పెను. అందుకు అతని భార్య "దేవుని ప్రమాణం! ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) అబద్దము పలుకడు కదా!" అని ఆవేదనను వ్యక్త పర్చింది. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ రజి మరల ఇలా తెల్పినారు: సహాయం చేయమని మక్కా వారు విన్నవించుకోగా ఉమయ్య బదర్‌కు వెళ్ళుటకు సిద్దమవు చుండెను. ఆ సమయంలో ఉమయ్య భార్య అతనితో నీ యస్రబ్ సోదరుడు నీతో తెల్పిన విషయాన్ని మర్చిపోయావా? అని గుర్తుచేసెను. బదర్ కొరకు బయలు దేరుతుండగా ఆ విషయాన్ని అతనికి అతని భార్య గుర్తుచేసింది. ఫలితముగా అతడు వెళ్ళకూడదని భావించాడు. అనగా ఉమయ్య యుద్ధంలో పాల్గొనకూడదని భావించాడు. కాని అబూజహల్ అతనితో నీవు కూడ మక్కా నాయకులలో ఒకడివి. కావున ఒకటి రెండు రోజుల కోసమైన మాతో పాటు బయలు దేరవచ్చును కదా? అని బలవంత పెట్టెను. అలా ఉమయ్య రెండు రోజుల కోసమని వారితో పాటు బయలు దేరినాడు. చివరికి యుద్ధంలో హతుడైనాడు. (సహి బుఖారి, కితాబుల్ మనాకిబ్, బాబ్ ఎలామాతున్నబువ్వత్ ఫిల్ ఇస్లాం, హదీస్ 3632).

ఉమయ్య బిన్ ఖలఫ్ బదర్ యుద్ధములో పాల్గొనడం మరియు మరణించడంను గూర్చి మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ సఅద్ రజి ఉమయ్యతో ఇలా తెలిపెను. ఉమయ్య నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా ఇలా విన్నాను. వారు అనగా అనుచరులు నిన్ను హతమార్చుదురని ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా విన్నాను. అందుకు అతడు మక్కాలోనేనా? అని ప్రశ్నించగా, ఎక్కాడా? అనే విషయం నాకు తెలియదని హజ్రత్ సఅద్ రజి సమాధానమిచ్చారు. హజ్రత్ సఅద్ రజి తెల్పిన విషయాన్ని విన్న తరువాత ఉమయ్య చాలా భయభ్రాంతులకు గురైనాడు. తరువాత ఉమయ్య ఇంటికి చేరుకొని తన భార్య అయినా సుఫియా లేదా కరీమా బిన్తే ముఅమర్‌తో "ఓ ఉమ్మే సుఫ్యాన్! సఅద్ రజి నా గురించి ఏమి అంటున్నాడో విన్నావా?" అని అడిగాడు. అందుకు అతని భార్య "సఅద్ రజి నీ గురించి ఏమి అంటున్నాడు?" అని ప్రశ్నించెను. అందుకు ఉమయ్య " అనుచరులు నన్ను హతమార్చుతారని ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినట్లుగా నాతో సఅద్ అంటున్నాడు. అందుకు నేను మక్కాలోనేనా? అని ప్రశ్నించగా ఆ విషయం నాకు సరిగా తెలియదని సమాధానమిచ్చాడు" అని తెలిపాడు . మరల ఉమయ్య "దేవుని ప్రమాణం! నేను మక్కా నుండి బయటికి వెళ్ళను" అని వాగ్దానం చేశాడు. అంతగా భయభ్రాంతులకు గురైనాడు. బదర్ యుద్ధంలో పాల్గొనుటకు అబూజహల్ అందరిని ఉత్సాహ పరుస్తున్నప్పుడు ఉమయ్యతో కూడ నీ బృందాన్ని కాపాడుకొనుటకు నీవు కూడ బయలు దేరమని తెల్పినాడు. అందుకు ఉమయ్య బయలు దేరుటకు నిరాకరించెను. ఉమయ్య రాయబారి వర్తమానాన్ని నిరాకరించిన తరువాత స్వయముగా అబూ జహల్ ఉమయ్య వద్దకు చేరుకొని అబూ సుఫ్యాన్! నీవు ఈ నగరానికి చెందిన నాయకులలో ఒక నాయకుడివి. అలాంటిది నీవే ఇలా యుద్ధంలో పాల్గొనకుండ వెనుకబడి ఉన్నచో నిన్ను చూసి ప్రజలు కూడ వెనుకాలే ఉంటారు కదా? అని ఉత్సాహాపరిచెను. అయినా కూడ ఉమయ్య నిరాకరిస్తూనే ఉన్నాడు. చివరికి ఉమయ్య అబూ జహల్‌తో నీవు ఇంతగా ప్రాధేయపడుచున్నావు కదా! సరే అని సమాధాన మిచ్చెను. ఆపై వారు మక్కాలోనే అత్యంత శ్రేష్టమైన ఒక ఒంటెను కొనుగోలు చేసి, యుద్ధానికి కావలసిన సామాగ్రిని సిద్ధము చేయమని తన భార్యను ఆదేశించెను. అందుకు అతని భార్య నీ యస్రబ్ సోదరుడు నీ గురించి చెప్పిన విషయాన్ని నీవు అప్పుడే మర్చిపోయావా? అని గుర్తుచేసెను. అందుకు ఉమయ్య లేదు. నేను మర్చిపోలేదు. నేను కేవలం కొద్ది దూరము వారితో వెళ్ళుతాను. కాని వారితో పాటు చివరి వరకు వెళ్ళను. మధ్యలో నుండే తిరిగి వస్తాను అని సమాధానమిచ్చెను. అలా ఉమయ్య ఆ ప్రయాణంలో ఏ చోట విడిది చేసిన కూడ ముందుగా తన ఒంటె కాళ్ళను బంధించెవాడు. తప్పించుకొని పారిపోవుటకు ప్రయత్నించేవాడు. కాని చివరికి అలా అలా అల్లాహ్ తాలా అతనిని బదర్ యుద్ధంలో పాల్గొనునట్లు చేసెను. చివరికి ఆ యుద్ధంలోనే ప్రాణాలు కోల్పోయెను.

(సహి బుఖారి, కితాబుల్ మఘాజి, బాబ్ జికర్ అన్నబియు సల్లల్లాహు అలైహి వసల్లం మన్ యుక్తలు బిబద్రి, హదీస్ 3950).

అతని మరణంను గూర్చి మరొక కథనము ఈ విధముగా గలదు. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి ప్రస్తావనలో గత జుమాలోనే ఈ విషయాన్ని తెలియ జేయడం జరిగింది. హజ్రత్ బిలాల్ రజిపై ఉమయ్య చేసిన దౌర్జన్యాల వలన హజ్రత్ బిలాల్ రజి అన్సార్‌ల సహాయంతో ఉమయ్యను హతమార్చినారు.

ఈ విషయాన్ని గూర్చి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అనుహ్ ఈ విధముగా తెల్పినారు: ఔస్ తెగకు చెందిన నాయకులలో ఒకరైన హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ రజి బైతుల్లాహ్ ప్రదక్షణలు చేయుటకు మక్కాకు వెళ్ళారు. అంతలోనే అబూ జహల్ వారిని చూసి చాలా కోపగ్రస్తుడైనాడు. ఆపై మీరు మా ధర్మమును వీడిన ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)కు ఆశ్రయంను కల్పించి, ప్రశాంత వాతవరణంలో బైతుల్లాహ్ ప్రదక్షణాలు చేయుదురని భావిస్తున్నారా?, మీరు అతనికి అతని మిత్రులకు సహాయ సహకారాలు అందించెదరని భావిస్తున్నారా?, దేవుని ప్రమాణం! ఒకవేళ నీ వెంట అబుసుఫ్యాన్ లేకున్నచో నీవు మా నుండి తప్పించుకొని నీ కుటుంబ సభ్యుల వరకు చేరుకోగలవా? అని హెచ్చరించెను. అందుకు సఅద్ బిన్ ముఆజ్ రజి ఒకవేళ మీరు నన్ను కాబా ప్రదక్షణల నుండి అడ్డుకున్నచో మేము మీ సిరియా ప్రయాణ మార్గంలో మిమ్ము అడ్డుకుంటాము అని సమాధానమిచ్చారు." (దిబాచ తఫ్సీరుల్ ఖుర్ఆన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పుట 235-236).

హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ రజి బదర్, ఉహద్ మరియు ఖందఖ్ యుద్ధాలలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి పాల్గొన్నారు. బదర్ యుద్ధం రోజు ఔస్ తెగకు చెందిన పతాకము హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ రజి చేతిలోనే ఉండెను. ( అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 321-322, సఅద్ బిన్ ముఆజ్ రజి, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 1990).

బదర్ యుద్ధ సమయంలో హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ రజి ప్రదర్శించిన ఉత్సాహం, ఉద్రేకం, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల వారికి ఉన్నటు వంటి అభిమానం మరియు అంకిత భావములు మనకు ఈ ఘటన ద్వారా తెలుస్తాయి. వారు రజి బదర్ యుద్ధంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఒక సలహా ఇచ్చారు. ఆ సలహాను హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు సీరత్ ఖాతమున్న బీయ్యీన్‌లో ఈ విధముగా పొందుపర్చినారు:

ముసల్మానులు సిఫ్రా ప్రాంతానికి చేరుకున్న తరువాత (సిఫ్రా కూడ ఒక లోయ ప్రాంతము. అది బదర్ మరియు మదీనా మధ్యలో ఉంటుంది. ఆ ప్రాంతములోనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బదర్ యుద్ధ సంపదను ముసల్మానులలో సమానంగా పంచిపెట్టారు. ఆ ప్రాంతములో ఖర్జూర చెట్లు మరియు పంటలు విపరీతముగా పండేవి. ఆ ప్రాంతము నుండి బదర్ ప్రాంతానికి ఒక ప్రయాణపు విడిదికి ఉన్నంత దూరం గలదు.) మొత్తానికి వారు ఆ ప్రాంతము నుండి ప్రయాణిస్తూ బదర్ నుండి కొద్ది దూరంలోనే ఉన్నటు వంటి జఫ్రాన్ ప్రాంతానికి చేరుకున్నారు. అక్కడికి చేరుకున్న కొద్ది సేపటికే తమ వ్యాపార బృందాన్ని కాపాడుకోవడానికి మక్కా నుండి ఒక పెద్ద సైన్యం వస్తున్న విషయం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలిసింది. దాని కంటే ముందు వస్తున్న బృందం కేవలం ఒక వ్యాపారం బృందం మాత్రమే. దానిని కాపాడుకోవడం కోసమే మక్కా నుండి ఒక పెద్ద సైన్యం బదర్ వైపు చేరుకుంటుంది. బహుశా మదీనా వారు ఆ బృందంపై దాడి చేస్తారనే భయంతో వారు ఆ వ్యాపార బృందాన్ని కాపాడుకోవడానికి అక్కడికి వస్తున్నారు కావచ్చును. ఇక ఏ విషయం అక్కడ దాచబడిలేదు. రహస్యమంత బట్టబయిలైనది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులందరిని సమావేశపర్చి సైన్యంను గూర్చిన సమాచారాన్ని తెలియజేశారు. ఆపై ఈ సమయంలో ఏం చేద్దాం అని వారిని సలహా అడిగారు. కొందరు అనుచరులు మాత్రం ఓ రసూలుల్లాహ్! మన వద్ద ఉన్నటు వంటి సామాగ్రిని చూసుకున్నచో మనం వ్యాపార బృందాన్ని అడ్డుకోవడమే సమంజసం అని అర్థమవుతుంది. ఎందుకగా సైన్యంను ఎదుర్కొనుటకు మనం ఇంకా పూర్తి స్థాయిలో సిద్ధము కాలేదు అని సలహాలు ఇచ్చారు. కాని హుజూర్ (స) ఆ సలహాను తిరస్కరించారు. మరోవైపు ఉన్నతులైన అనుచరులు ఈ అభిప్రాయమును విన్న తరువాత ప్రాణ త్యాగాలు చేయుటకై ఉపన్యాసాలు చేయడం ప్రారంభించారు. ఆపై మా ప్రాణాలు, ధనము అన్ని దైవ మార్గంలో అర్పించెదము. మేము అన్ని రంగాలలో అన్ని విధాల సేవలకు సిద్ధముగా ఉన్నాము అని తెలియజేశారు. ఈ క్రమంలోనే మిఖ్దాద్ బిన్ అస్వద్ వారి మరొక పేరు మిఖ్దాద్ బిన్ అమ్రూ. వారిట్లనిరి. ఓ రసూలుల్లాహ్! మేము మూసా అనుచరుల వలే "వెళ్ళుము! నీవు మరియు నీ దేవుడు కలసి యుద్ధం చేయండి, మేము ఇక్కడే కూర్చొని ఉంటాము "అని సమాధానం ఇవ్వము. మీరు మమ్ము మీకు నచ్చిన ప్రతి చోటికి తీసుక వెళ్ళండి, మేము మీతో పాటు ఉంటాము. మేము మీ ముందు, మీ వెనకాల, మీ ఎడమ, మీ కుడి వైపులో పోరాడుతాము. వారి ఈ ఉపన్యాసం విన్న తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ముఖము ఆనందంతో కళకళలాడసాగెను. అయినా కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అన్సార్‌ల సమాధానం కొరకు వేచి ఉన్నారు. అన్సార్ నాయకులలో కూడ ఎవరైన ఇలాగే సమాధాన మిచ్చినచో బాగుండునని ఎదురు చూడసాగారు. ఎందుకనగా బహుశా అన్సార్‌లు బైఅత్ అక్బా సానియాలో చేసిన ప్రతిజ్ఞ అనగా మేము మదీనాలో ఉండగా జరిగిన దాడులనే ఎదురించుటకు సిద్ధముగా ఉంటామని చేసిన దానికే కట్టుబడి ఉన్నారా? అని హుజూర్ (స) ఆలోచించ సాగారు. అందుకని ఇలాంటి ప్రాణత్యాగాలు సమర్పించుటను ప్రోత్సహించు ఉపన్యాసాలు చేసిన కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మంచిది. మరెవరైన సలహాలు ఇవ్వండి అని సలహాలు కోరసాగారు. అప్పుడు ఔస్ తెగ నాయకులైన సఅద్ బిన్ ముఆజ్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆకాంక్షను అర్థం చేసుకొని అన్సార్‌ల వైపు నుండి ప్రాతినిధ్యంను వహిస్తూ ఓ రసూలుల్లాహ్! బహుశా మీరు మా అభిప్రాయాలను తెలుసుకోవాలను కుంటున్నారు అని నేను భావిస్తున్నాము. దేవుని ప్రమాణం! మేము మిమ్ములను సత్యవంతులుగా భావించాము. మిమ్ములను విశ్వసించాము. మేము మా సర్వస్వమును మీకు అప్పగించాము. కావున మీరు మమ్ములను ఎక్కడికి తీసుకవెళ్ళిన తీసుకవెళ్ళుము. మేము మీతో వచ్చెదము. మిమ్ము సత్యంతో అవతరింపజేసిన ఆ దేవుని ప్రమాణం! ఒకవేళ మీరు మమ్ము సముద్రంలో దూకమని ఆదేశించిన, క్షణం ఆలస్యం చేయకుండా దూకుతాము. మాలో ఏ ఒక్కరు కూడ ఈ విషయంలో వెనుకడుగు వేయరు ఇన్షా అల్లాహ్. మీరు మా అందరిని యుద్ధంలో సహనం పాటించు వారిగా పొందెదరు. మీ కన్నులు సంతృప్తి చెందు వ్యవహారమును మీరు మాలో చూసెదరు అని విన్నవించుకొన్నారు. హుజూర్ (స) ఆ ఉపన్యాసమును విన్న తరువాత చాలా ఆనందించారు. ఆపై అల్లాహ్ పేరుతో ముందుకు కదలండి అని ఆదేశించారు. ఎందుకనగా అల్లాహ్ తాలా నాతో అవిశ్వాసులకు చెందిన రెండు బృందాలు ఎదురవుతాయని అనగా సైన్యం మరియు వ్యాపార బృందం. వాటిలో ఒకదానిపై మీకు తప్పక విజయంను చేకూర్చుతానని నాకు ముందుగానే తెల్పినాడు అని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం శుభవార్త నందించారు. ఆపై హుజూర్ (స) ఇలా అన్నారు. దేవుని ప్రమాణం! శత్రువులు ప్రాణాలు కోల్పోయి క్రిందపడిపోవు స్థానాలను కూడ అల్లాహ్ తాలా నాకు చూపినాడు. చివరికి అలాగే జరిగింది. మొత్తానికి వారి ప్రస్తావన కొనసాగుతుంది. రాబోవు జుమా లో ఇన్షా అల్లాహ్ మిగిలిన అంశమును ప్రస్తావించెదను.

❀❀❀❀❀

**క్రైస్తవుల ఆరోపణ**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం క్రైస్తవుల ఆరోపణలకు సమాధానం ఇస్తూ ఇక చోట ఇలా తెల్పుచున్నారు:

" క్రైస్తవులు తమ ఆరోపనలను వ్యక్తపరుస్తూ వారు యనాబిఉల్ ఇస్లాం వంటి కొన్ని పుస్తకాలను ........... ప్రచురించడం జరిగినది. వాస్తవానికి ఖురాన్ గ్రంథం స్వయంగా " నేను ఫలాన అంశమును ఫలాన చోటనుండి, ఫలాన విషయంను ఫలాన చోటనుండి సేకరించాను, అంతేగాక వాటిలో అక్కరకు రాని అంశాలన్నింటిని వదిలి వేయడం జరిగినది" అని తెల్పుచు స్వయముగా అంగీకరిస్తున్నది, కావున ఒక వేళ ఖురాన్ గ్రంథంలో అన్ని మంచి విషయాలు క్రోడీకృతం కానిచో, మీరు ఆ విషయాలను అనుసరిస్తూ ఖురాన్ గ్రంథంలో ఈ విషయాలు లేవు అని మాకు చూపించండి, ఒక వేళ ఖుర్‌ఆన్ గ్రంథం వదిలినవన్ని వ్యర్థాలే అయినచో అట్టి వ్యర్థాలతో మాకు ఏం పని ?. సహజముగా గేదలు, ఆవులు గడ్డి తిని పాలు ఇస్తుంటాయి, అలాంటప్పుడు ఆ పాలను చూసి ఇవి మేము వేసిన ఫలాన గడ్డి పాలు, ఇవి వారు వేసిన ఫలాన గడ్డిపాలు అని నిర్ధారించగలరా? అందుకని పాలుకు బదులు గడ్డిని తినగలరా? ఖురాన్ గ్రంథం కూడ కొన్ని విషయాలను సేకరించినప్పటికి వాటిని మనం సేవించేపాల వలే శుద్ధపరచడం జరిగినది, అందుకే బైబిల్, జరిష్ట్ గ్రంథాలు, వేదాలు వాటినంటిని గడ్డితో పోల్చడం జరిగినది, అందుకే ఖురాన్ గ్రంథం ఆ విషయాలన్నింటిని సేకరించి ఏ విధంగానైతే గేదలు, ఆవులు గడ్డి తిని పాలు ఇస్తాయో ఆవిధంగానే వాటన్నింటిని గడ్డిరూపం నుండి పాల రూపంలోకి మార్చి ప్రపంచం ముందు ప్రవేశపెట్టినది. ఏది ఏమైనప్పటికి బైబిల్‌లో ఉన్నటువంటి కొన్ని విషయాలు, తౌరాత్‌లో ఉన్నటువంటి విషయాలు, ఆదే విధంగా ఇతర గ్రంథాలలో ఉన్నట్లుగా మరికొన్ని విషయాలు ఖురాన్ గ్రంథంలో కలవు. కాని ఈ గ్రంథం వాటన్నింటిని దిగువ స్థాయి నుండి ఎగువస్థాయి వరకు తీసుక వెళ్ళడం జరిగినది, మన వృతిరేకులకు గడ్డ తినడమే ఇష్టం అయినచో వారిని గడ్డియో తిననీయండి మనం మాత్రం పాలనే త్రాగుదాం." (ఏక్ గల్తికా ఇజాలాహ్)

(గత సంచిక తరువాయి భాగం)

హ్రజత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి.

"ఈ రోజులలో మన దేశములలో కొనసాగుచున్న ముసుగు కంటే చున్ని గల ముసుగు సురక్షితమైనది. ఏది ఏమైనప్పటికి ధార్మిక ఆదేశములను పాటించుటకు (ముఖమును కప్పుకొనుటకు) ప్రతి ఒక్కరు ప్రయత్నించవలెను. ఎక్కడైనా నిర్లక్ష్యము వహించుచున్నచో దానిని దూరము చేసుకొనుము".

ముసుగు గురించి హ్రజత్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజి ఇట్లనిరి.

"పవిత్ర ఖుర్‌ఆన్‌తో నిరూపితమైన శాసన ముసుగు ప్రకారము స్త్రీ వెంట్రుకలు, మెడ, ముఖము, చెవుల ముందు వరకు కప్పుకోవలెను. ఈ ఆదేశమును పాటించుటలో వివిధ దేశములలో అక్కడి పరిస్థితులు, వస్త్రధారణ ప్రకారము ముసుగు ధరించవచ్చును". (అల్ ఫజల్ 3 నవంబర్ 1924)

కొన్ని సార్లు తప్పని పరిస్థితులలో లేదా అనారోగ్యము వలన ముఖమును బయట ఉంచవలసి వచ్చును. కనుక కొంత మేరకు ముఖమును బయట ఉంచవచ్చును. దీని గురించి హ్రజత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా ఇట్లనిరి.

"ముసుగు ధరించినప్పుడు లేదా తెర వేసుకున్నప్పుడు లేదా స్కార్ఫ్ తీసుకున్నప్పుడు లేదా చున్ని లేదా దుప్పటి కప్పుకున్నప్పుడు అనగా ఏది ధరించినను వెంట్రుకలను దాచుకోవలెను. నుదుటును దాచుకోవలెను. ముందట కనీసం గదుమ వరకు వస్త్రము కప్పుకోవలెను. ముఖము బయట యుంచుకొన్నచో మేకప్ చేసుకోకూడదు. కొన్ని వృత్తులలో లేదా పనిలో ముఖమును బయట యుంచవలసి వచ్చును. కాని అలాంటప్పుడు అలంకరణ యుండకూడదు. పాఠశాలలు, కళాశాలలో అమ్మాయిలు తరగతి గదిలో ముసుగు, స్కార్ఫ్ కప్పుకొను అనుమతి లేనిచో తరగతి గది నుండి బయటికి రాగానే వెంటనే కప్పుకోవలెను. ఇది ద్వంద వైఖరి కాదు. ఇది దాంబికము కూడ కాదు. దీనితో నేను ముసుగు ధరించాలనే భావన మీకు కలుగును. భవిష్యత్తులో మీకు దీని అలవాటగును. విడిచిపెట్టినచో మినహాయింపు పెరుగుతూ పోవును. మరెప్పుడు పాటించరు. తదనంతరం లజ్జత కూడ అంతమైపోవును" (ఖితాబ్ జల్సా సాలానా కెనడా 2004)

శ్రోతలారా! అనివార్య పరిస్థితుల వలన కొందరు స్త్రీలు ఉద్యోగము చేయవలసివచ్చును. కాని తన గౌరవము, పవిత్రతను కొనసాగించుకునే చోట మాత్రమే అహ్మదీ స్త్రీ ఉద్యోగము చేయవలెను. వస్త్రధారణ సభ్యతతో యుండవలెను. దీని గురించి హుజూర్ ఇట్లనిరి.

"ఏదేని చోట ఉద్యోగములో జీన్స్, బ్లౌజ్ ధరించి స్కార్ఫ్ లేకుండా ఉద్యోగము చేయవలసి వచ్చినచో అహ్మదీ స్త్రీ ఈ పని చేయకూడదు. ఏ వస్త్రధారణతో మీ విశ్వాసము దూరమగునో ఆ పనిని శపించుచు తిరస్కరించవలెను. ఎందుకనగా సభ్యత విశ్వాసములో భాగమే".

(జల్సా సాలానా కెనడా 2005)

బుర్ఖ ఎలా యుండాలో తెలుపుచు హ్రజత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా ఇట్లనిరి. "నేటి రోజులలో బుర్ఖ ఆచారము గలదు. కోట్, ముసుగు సరిగ్గా యున్నచో శరీరమునకు అతుక్కొని లేనిచో బుర్ఖ లేదా కోట్ చాలా మంచి ముసుగే. దీనితో చేతులు విడిగా యుండును. కనులు కూడ తెరిచియుండును" (ఖుత్బా జుమా 30 జనవరి 2004)

మరల వారిట్లనిరి. " పరాయుల చూపు నుండి తప్పించుకొనుటకు, వారి శ్రద్ధను మరల్చుడానికే ముసుగు ధరించబడును. కాని బుర్ఖపై అలంకరణ చేసి, ఇతర అక్షరములు వ్రాసి వారి శ్రద్ధను తమ వైపు ఆకర్షించుటకు కాదు. ముఖమును పూర్తిగా కొప్పుకొనుము. కోట్ మోకాళ్ల కంటే క్రిందికి యుండవలెను. జీన్‌తో పొడుగాటి చొక్కా ధరించవలెను. గృహములో కూడ చిన్న చొక్కా లేదా బ్లౌజ్ ధరించకూడదు. నిస్సందేహముగా సోదరులు, తండ్రితో ముసుగు ధరించాల్సిన అవసరం లేదు. కాని ఎవరో భేటి అగుటకు రావచ్చును. తండ్రి, సోదరునితో కూడ సభ్యతగా యుండవలెను. వస్త్రధారణ ఎల్లప్పుడు సభ్యతతో కూడి యుండవలెను". (దిన పత్రిక అల్ ఫజల్ 6 జూన్ 2012)

ఇంకా మనము ఫ్యాషన్‌ను గుడ్డిగా నమ్మకూడదు. మన దుస్తులు కూడ సభ్యతగా యుండవలెను. ఎటువంటి అసభ్యత మన దుస్తుల నుండి బహిర్గతము కూకూడదు. అమ్మాయిలకు బాల్యము నుండే సభ్యతతో కూడిన దుస్తులు తొడిగించుట తల్లుల బాధ్యత. గృహములలో సోదరులు, తండ్రి మొ॥ వారు యున్నప్పుడు సభ్యతతో కూడిన దుస్తులు ధరించుట అనివార్యము.

ఇంకా చాలా సామాజిక బంధుత్వములుండును. పరాయి వారు కాకున్నను చాలా సమీపులు అయినందున గృహములలో తరచు వస్తూ పోతూ యుంటారు. ఉదా॥ చిన్నాన, మామ లేదా అత్తగారి ఇతర బంధువులతో పరాయులతో చేయు విధముగా ముసుగు ధరించుట అసాధ్యమగును. కనుక లజ్జత, సభ్యతను అవలంభించుట తప్పనిసరి. అందుకే గృహములలో కూడ లజ్జత, సభ్యతతో కూడిన దుస్తులు ధరించవలెను.

హ్రజత్ ఆయిషా రజి. ఒక హదీసులో ఇట్లు తెలిపిరి. అబూబకర్ కుమార్తె అస్మా రజి ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చినప్పుడు వారు పలచటి దుస్తులు ధరించియుండిరి. ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి నుండి ముఖము మరో వైపు త్రిప్పుకొని ఇట్లనిరి. ఓ అస్మా! స్త్రీ యవ్వనమునకు చేరిన తరువాత ఆమె ముఖము, చేతులు తప్ప మరేమి కనిపించినా సమంజసము కాదు. వారు తమ ముఖము, చేతుల వైపు సంజ్ఞ చేయుచు పై మాటలనిరి.(అబూదావూద్ కితాబుల్లిబాస్)

శ్రోతలారా! బాహ్య ముసుగుతో పాటు సభ్యత ముసుగు కూడ తప్పనిసరి. రెండు కలిసి పరస్పరము శరీరము, ఆత్మ వలె పని చేయును. బాహ్య ముసుగుతో పాటు సభ్యత ముసుగు లేనిచో ముసుగు భావము పూర్తి కాదు. లజ్జత అను ప్రవర్తన మావునితో ముసుగును పాటింపజేయును. లజ్జత భావము అంతమైన చోట పవత్రత, సంస్కారమునకు నమ్మకము యుండదు.

ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక గొప్ప సూత్రము మనకు తెలిపిరి. వారిట్లనిరి. اَلْحَيَاءُ خَيْرٌ كُلُّهُ అనగా లజ్జత అన్ని విధాలా మేలైనదే.

మరో చోట వారిట్లనిరి. స్త్రీ పురుషులు ఎవరైనా లజ్జత యున్నవారే మంచిగనిపించును.

మరల ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. చాలా వివేకవంతమైన వాక్యములు చేసేవారి వివేకవంతమైన వాక్యమునకు ఒక


**హజత్ర్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము**

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేము అతనిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్యా జమాఅత్ స్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు "నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించినాను" అని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**"అల్లాహ్ ప్రమాణము"**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఆసక్తి గలవారు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారాసంప్రదించి ఉచితముగా పొందగలరు.

Postal Address: Muhammad Javed Ahmad, H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital, BARKATPURA, KACHIGUDA, 500 027.
Mobile:98663 58609,75693 58609, email: javidashu123@gmail.com

ఉదాహరణ ఇట్లు గలదు. వారిట్లనేవారు. إِذْلَمْ تَسْتَحْيِ فَاصْنَعْ مَاشِئْتَ (బుఖారి కితాబుల్ అదబ్) అనగా మీలో లజ్జత లేనిచో నీకిష్టమైనది చేసుకుంటూ పోవచ్చును. ఎలాంటి తేడా ఏర్పడదు.

నిర్లజ్జత వల్లనే ప్రతి పాపము మొదలగును. హ॥జ్రత్ ఖలీఫతుల్ మసీహ్రాబె రహిమహుల్లాహ్ ఇట్లనిరి. "నిర్లజ్జతే స్త్రీకి అన్నిటి కంటే ఎక్కువ, అతి పెద్ద శత్రువు. ముసుగు ఒక బాహ్య రూపము కూడ కలిగియుండును, కాని ఆ బాహ్య ముసుగుతో పాటు లజ్జత ముసుగు లేనిచో బాహ్య ముసుగుకు ఎలాంటి ప్రాధాన్యత లేదు. ... మేము లజ్జత గల ముసుగును పాటించుతాము. కనుక బాహ్య ముసుగు అవసరం లేదని కొందరు సాకులు తెలుపుతారు. ఈ సాకు కూడ అసత్యమైనది, ఆమోదించదగనిది. బాహ్య ముసుగు లేనిదే లజ్జత ముసుగు ఎక్కువ కాలము యుండదు. ఈ పరిస్థితిలో కేవలం లజ్జత ముసుగు ఒక తరంతో కొంత కాలము వరకు నడుచును. కాని క్రమ క్రమంగా అది అంతమైపోవును. అనంతరం పూర్తిగా నిర్లజ్జతలో మారిపోవును".(హవ్వాకి బేటియాం జన్నత్ నజీర్ ముఆశిరా పుట 109)

హ॥జ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"మనసు సన్మార్గము కోల్పోకూడదనే ముసుగు ధరించవలెను. ఇందుకు బుర్ఖ లేదా ముసుగు మాత్రమే సరిపోదు. మీరు బుర్ఖ ధరించి పురుషుల సమావేశములలో కూర్చొనడం మొదలు పెట్టినచో, పురుషులతో కరచాలనం చేయడం మొదలు పెట్టినచో ముసుగు ఉద్దేశరహితమగును. దీని లాభమేముండదు. పర స్త్రీ పురుషులు పరస్పరం విచ్చలవిడిగా కలవకూడదనేదే ముసుగు ఉద్దేశము. ... మీరు మీ స్నేహితురాలి ఇంటికి వెళ్లి ఆమె భర్త లేదా సోదరులు లేదా బంధువుల ముందు స్వతంత్ర వాతావరణంలో ముఖము కప్పుకొని కూర్చొనినచో లేదా ముఖము కప్పుకొని కరచాలనం చేయుచున్నచో ఇది ముసుగు కానే కాదు". (ఖితాబ్ జల్సా సాలానా కెనడా 2004)

ఒక హదీసులో ఆంహ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించినట్లు హ॥జ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ రజి తెలిపిరి. ఒక స్త్రీ ఐదు పూటల నమాజ్ చదివినప్పుడు, రమజాన్ ఉపవాసములను పాటించినప్పుడు తన శీలమును కాపాడుకొనును. తన భర్త పట్ల విధేయత వహించినచో నీవు కోరిన ద్వారము నుండి స్వర్గములోకి ప్రవేశించమని అనబడును. (ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్ అల్ అషరతుల్ ముబష్షిరహ్ బిల్‌జన్నతి)

గౌ॥ శ్రోతలారా!

నేటి ఈ అభివృద్ధి చెందిన కాలము టెలివిజన్, మొబైల్, ఇంటర్నెట్ యుగము. తద్వారా కొన్ని పాపములు, నిర్లజ్జతలు గృహములలో ప్రవేశించుచున్నవి. పశ్చిమ దేశాలను అనుసరించుచున్నారు. నగ్నత, నిర్లజ్జతను ఆధునిక భావమని భావించుచున్నారు. ఇస్లామీయ ఆదేశమైన ముసుగును విస్మరించుచున్నారు. పశ్చిమమును అనుసరించుచు అసభ్యతను అవలంభించుచున్నారు. దీని భయంకరమైన ఫలితములు వెలువడుచున్నవి.

హ॥జ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"ఈ కాలము ఎటు వంటిదనగా గతములో ముసుగు ఆచారము లేకున్నా ఈ కాలములో తప్పక యుండవలెను. ఎందుకనగా ఇది కలియుగము. భూమిపై పాపము, నేరములు, మద్యపానము రాజ్యమేలుచున్నవి. హృదయములలో నాస్తిక ఆలోచనలు ఏర్పడుచున్నవి. అల్లాహ్ ఆదేశముల వైభవము హృదయముల నుండి మాయమగుచున్నది. నాలుకపై అన్ని యున్నవి. లెక్చర్లు కూడ తికమక, తత్వముతో నిండియున్నవి. కాని హృదయములలో ఆధ్యాత్మికత లేదు".

(రూహాని ఖజాయిన్ సంపుటి 20 పుట 174)

మరల హ॥జ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"ఐరోపా వలె అసభ్యతపై కూడ ప్రజలు పట్టుబట్టుచున్నారు. కాని ఇది ఏమాత్రం సమంజసం కాదు. స్త్రీల స్వతంత్రము, నేరములకు ఇదే పునాది. వీరి ప్రవర్తనల స్థితిని అంచనా వేయుటకు ఎటువంటి స్వతంత్రమును పాటించుచున్నారో చూడుము. ఈ స్వతంత్రము, ముసుగు లేని వలన వీరి పవిత్రత, సభ్యత పెరిగినచో మాది పొరపాటని మేము కూడ నమ్మతాము. స్త్రీ పురుషులు యవ్వనములో యుండి స్వతంత్రముగా, ముసుగు లేకుండా యున్నచో వారి సంబంధములు ఎంతో ప్రమాదకరంగా యుండుననుటలో సందేహము లేదు". (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 104 క్రొత్త ఎడిషన్)

హ॥జ్రత్ ఖలీఫతుల్ మసీహ్రాబె రహిమాహుల్లాహ్ ఇట్లనిరి.

"స్త్రీ ఉపన్యాసములో ముసుగు అను శీర్షికను నేను ఎన్నుకొన్నాను. ఎందుకనగా ముసుగు లేని విధముగా ప్రపంచములోని అధిక చోట్ల ముసుగు మాయమగుచున్నట్లు నేను భావించినాను. దీని ఫలితముగా అతి భయంకరమైన వినాశనములు జాతి ముందట నిలబడి కనులు తెరిచి చూస్తున్నాయి. తల్లిదండ్రులు తమ ఆచరణరహితము, నిర్లక్ష్యముల వలన తమ భావితరాలను ఒక సామాజిక నరకములోకి నెట్టుచున్నారు. దీనిని పట్టించుకునేవారెవరు లేరు. ఈ పరిస్థితి ప్రపంచమంతటా ఎంత తీవ్రతరమగుచున్నదనగా అహ్మదీయులు వెంటనే ఇస్లాంను రక్షించు పతాకమును తమ చేతిలో తీసుకొననిచో సమస్య హద్దులు దాటిపోవునని నేను భావించినాను".(ఖితాబాతె తాహిర్ ప్రథమ సంపుటి పుట 361)

ముసుగు ప్రాముఖ్యత గురించి హ॥జ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. "ముసుగు ప్రాముఖ్యతను గ్రహించని వారింకా చాలా మంది యున్నారు. ఇస్లాం అహ్మదియ్యత్ ప్రగతి కొరకు ముసుగు మాత్రమే కారణమా అని ఒకరందురు. ఇస్లాం ప్రగతి ముసుగుపైనే ఆధారపడియున్నదా? ఇవన్ని వృథా మాటలు, పాత మాటలు, వీటిని పట్టించుకోవద్దు, కాలముతో పాటు నడవవలెనని చాలా మంది అంటారు. కాని జమాఅత్‌లో ఇటువంటి వారి సంఖ్య చాలా అరుదుగా యున్నది. అయినను కాలముతో పాటు కొట్టుకుపోయే భయముతో హృదయములో ఆందోళన కలుగును. ఈ సాధారణ విషయమును కూడ సాధారణముగా భావించకూడదు.

ఇటువంటి వారికి నేనిచ్చు ఏకైక సమాధానమేమనగా ఏ పనిని చేయాలో, చేయకూడదో అల్లాహ్ తఆలా మనకు ఆదేశమిచ్చెను. ఈ సంపూర్ణ, పరిపూర్ణ పుస్తకములో దీని గురించి ఆదేశములు వచ్చినవి. ఏ ఆదేశములు, నివారణల గురించి ఆంహ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మనకు తెలిపినారో అదే సరియైన ఇస్లాం. కనుక ఇప్పుడు ఇస్లాం అహ్మదియ్యత్ ప్రగతి దీనితోనే ముడిపడియున్నది. దీనిని చిన్నదిగా భావించినా లేక భావించకపోయినా ఆంహ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అల్లాహ్ తఆలా అవతరింపజేసిన ఇది అంతిమ శాసన పుస్తకము. దీని బోధన ఎన్నడు పనికిరాని, కాలం చెల్లినదిగా కాజాలదు. కనుక ఎవరి హృదయములలో ఇటువంటి ఆలోచనలు వచ్చునో వారు తమ సంస్కరణకు ప్రయత్నించవలెను, క్షమాపణలు యాచించవలెను". (ఖుత్బా జుమా 30 జనవరి 2004)

శ్రోతలారా! పశ్చిమ నాగరికతకు ప్రభావితులైన స్త్రీలను మనము ఈ ఇస్లాం అందమైన బోధన వైపు ఆహ్వానించవలెను. ఇస్లాం స్త్రీని ముసుగులో యుంచినచో ఆమె హక్కులను కూడ రక్షించెను, సమాజములో ఆమె గౌరవమును స్థాపించెనని వారికి స్పష్టముగా చెప్పవలెను. కనుక మనము ఎటువంటి ఏశిఏజూశ్రీవఞ కు గురి కావలసిన అవసరం లేదు.

దీని గురించి హ॥జ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. "స్త్రీలపై ఇస్లాం ఏ ఆంక్షలు విధించునో లేదా కొన్ని ఆదేశములకు బాధ్యులుగా చేయునో, వాటిలో ఒకటి వారి గౌరవము, మర్యాద, సభ్యతను ఏర్పరచును. స్త్రీ పురుషుల సమీప బంధవులైనను నిర్లజ్జ సమావేశములు యున్న చోట పీడనము తప్ప మరేమి లేదను విషయమును మీరు గమనించవచ్చును. స్త్రీ స్వతంత్రతను కాలరాసినట్లేనని దీనికి పశ్చిమము పేరు పెట్టవచ్చును. మీరు సంయుక్తముగా ఇట్లనగలరు. ఈ నిర్లజ్జతయే మీ స్వతంత్రత అయినచో ఈ స్వతంత్రతపై వెయ్యి శాపములు. మీరు మీ గౌరవములను రక్షించదలచుకున్నచో, తమ మర్యాదలను స్థాపించదలచుకున్నచో రండి! ఈ అందమైన బోధనను అనుసరించుము". (ఖితాబ్ జల్సా సాలానా జర్మని 2003)

గౌ॥ శ్రోతలారా!

ఇస్లాం బోధన ఇమామ్ విధేయత చుట్టు తిరుగునందున మనము అల్లాహ్, అతని ప్రవక్తను ప్రేమించువారైనప్పుడే మనమీ అందమైన బోధనను పాటించవచ్చును. సంపూర్ణ విధేయత వహించు విశ్వాసమే

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 5. Thursday, 30 JUL 2020 Issue No. 31.

MANAGER
NAWAB AHMAD
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

అల్లాహ్ తఆలా ఆస్థానములో ఆమోదించబడునని అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో తెలిపెను. అల్లాహ్, అతని ప్రవక్త, వారి ఉత్తరాధికారుల సంపూర్ణ విధేయత వహించనిదే ఏ వ్యక్తి కూడ మోక్షము పొందలేడు. విధేయత అనురాగము వలన కలుగును.

మొదటి కాలపు స్త్రీలు అల్లాహ్, ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమలో ఏ వస్తువును లెక్క చేసేవారు కాదు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శిక్షణ ఫలితముగా అల్లాహ్ అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం విధేయతే అసలు విషయమని వారిలో నమ్మకము కలిగెను. అందుకే వారితో వారు తెగని విశ్వసనీయత బంధమును ఏర్పరచుకొనిరి. తమ ప్రతి సంతోషము, దుఃఖమును వారి సల్లల్లాహు అలైహి వసల్లం ఉనికితో జోడించుకొనిరి.

సమయభావం వలన ఒక్క ఉదాహరణ మాత్రమే ప్రస్తావింతును. ఇది ఉహద్ యుద్ధపు సంఘటన.

"ఉహద్ నుండి రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తిరిగి వస్తుండగా తన సోదరుడు ఈ యుద్ధములో మృతి చెందిన ఒక అన్సారి మేము ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను సురక్షితముగా మదీనాకు తీసుకు పోతున్నామనే గర్వముతో రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గుర్రపు తాడును పట్టుకొని వచ్చుచుండెను. వారు మదీనా ద్వారము వరకు చేరుకోగా అక్కడ ఒక స్త్రీ నిలబడి యుండెను. ఓ రసూలుల్లాహ్! నా తల్లి అని ఆ అన్సారి అనిరి. ఆమె ఒక వృద్ధురాలు, ఆమె కుమారుడు యుద్ధములో మరణించినందున ఆమెకు తీవ్ర బాధ కలిగినది, ఆమెను మీరు ఓదార్చగలరని వారి అర్థముండెను. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం దగ్గరికి రాగానే అమ్మా! నీ కుమారుడు ఈ యుద్ధములో మరణించెనని వారనిరి. ఆమె చూపు తక్కువుండెను. నాకు ఎక్కడి నుండి వినబడుచున్నదని ఆమె ఆత్రుతగా అటు ఇటు చూడడం మొదలు పెట్టెను. ఆమె చూపు రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మీద పడగానే ఆగిపోయినది. వారిని ఆమె గుర్తు పట్టి ఇట్లనసాగెను. ఓ రసూలుల్లాహ్! మీరు కూడ ఎలా మాట్లాడుచున్నారు. మీరు క్షేమంగా యున్నప్పుడు నా కుమారుని మరణము ప్రస్తావించదగిన విషయము కాదు". (అల్ అజ్‌హార్:215)

గౌ॥ శ్రోతాలారా! ఈ స్త్రీలలో నిజమైన విశ్వాసము యుండెను. ఇప్పుడీ కాలము అహ్మదియ్య జమాఅత్ చరిత్రలో కూడ మొదటి కాలపు స్త్రీల త్యాగములను గుర్తు చేయు విధముగా అల్లాహ్, అతని ప్రవక్త రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమలో లీనమైన స్త్రీల అనన్య ఉదాహరణలు గలవు. ఇందుకు కూడ ఒక ఉదాహరణను తెలుపుతాను.

ఒక సందర్భమున హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి నకు సేవకుల తీవ్ర అవసరముండెను. గ్రామాలకు వారు సందేశం పంపడం మొదలు పెట్టిరి. ఒక ప్రాంతానికి వారి ప్రతినిధులు వెళ్లి ప్రకటన చేసిరి. అహ్మదీయుల పెద్ద గ్రామమైనను ఎవరు నిలబడలేదు. మరల చెప్పినా ఎవరు నిలబడలేదు. పెద్ద వయస్కురాలైన ఒక వితంతువు యుండెను. ఆమెకు ఒక్కడే కుమారుడుండెను. ఆమె తన గృహము నుండి ఈ దృశ్యమును తొంగి చూచుచుండెను. ఆమెకు ఎంత ఉద్రేకము కలిగినదనగా తన కుమారుని పేరు చెప్పి ఇట్లనెను. అరె! ఓ నా పుత్రుడా! నీవు సమాధానమెందుకివ్వడం లేదు. వర్తమాన ఖలీఫా పిలుపు నీ చెవులలో పడలేదా? బదులుగా అతను నిలబడి నేను సిద్ధముగా యున్నానిన అనెను. ఒక చుక్క పడగానే భారీ వర్షము పడినట్లే యువకులందరు నిలబడి మేము కూడ వస్తామని అనిరి. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి ఇట్లు వ్రాసిరి. నాకీ సమాచారము అందినపుడు నేను నా అల్లాహ్‌తో ఒక ప్రార్థన చేసినాను. ఓ నా అల్లాహ్! ఈ వితంతువు తన ఏకైక కుమారున్ని సమర్పించెను. వివాహ వయసు దాటినది. మరల సంతానము కలిగే అవకాశము లేదు. నీ వైభవము, గొప్పతనమును ప్రశంసించుచున్నాను. నీవు త్యాగము తీసుకోదలచినచో నా కుమారులు త్యాగము కావలెను కాని ఈ స్త్రీ కుమారున్ని రక్షించుము". (అల్ అజ్‌హార్ సంపుటి 2 భాగము 2 పుట 14)

గౌ॥ శ్రోతలారా! మనము కూడ మన పూర్వ స్త్రీల అడుగుజాడలపై నడుచు విధేయత గొప్ప ఉదాహరణలను నెకొల్పవలెను. వర్తమాన ఖలీఫా పిలుపునకు సమాధానమిచ్చుచు ఇస్లామీ ఆదేశములను సరియైన రీతిలో పాటించవలెను. ఈ కాలములో హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, వారి ఉత్తరాధికారులు ఇస్లాం బోధనలను స్పష్టముగా మనకు వివరించినారు. మనము మనలో పవిత్ర మార్పులు కలిగించుకొని ప్రజల కొరకు ఆదర్శముగా కావలెను. తద్వారా ఇతర జాతుల స్త్రీలు అహ్మదీ స్త్రీలను అనుసరింతురు.

చివరలో నేను సయ్యద్నా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఒక పంక్తిని ప్రవేశ పెట్టి నా ఉపన్యాసమును ముగించెదను. ఇందులో వారు అహ్మదీ తల్లులు, అమ్మాయిలకు వారి బాధ్యతలను సూచించినారు.

హుజూర్ ఇట్లనిరి. "తమ పిల్లలను పర్యవేక్షించుట అహ్మదీ తల్లుల కర్తవ్యము. అనురాగముతో వారికి నచ్చజెప్పుము. మీరు దుష్టత్వమునకు విరుద్ధముగా పని చేయు అహ్మదీ అమ్మాయి లేదా అబ్బాయి అని వారిలో బాల్యము నుండే భావన కలిగించవలెను. ఆలోచన దశకు చేరిన అహ్మదీ అమ్మాయిలు కూడ తాము హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్‌నకు చెందినవారమని గ్రహించవలెను. వారు ఇస్లాం నిజమైన బోధనను మరల ప్రపంచములో ప్రారంభించినారు. మీరు అల్లాహ్, అతని ప్రవక్త ఆదేశములను పాటించినచో మంచిదే. లేనిచో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్‌లో యుండు లాభమేమిటి. నేటి అమ్మాయిలే రేపటి తల్లులు. ఈ అమ్మాయిలు తమ బాధ్యతను గుర్తించినచో అహ్మదియ్యత్ భావితరాలు సురక్షితమగుచు పోవును.

కనుక ప్రతి అహ్మదీ స్త్రీ తన సమాజులను కూడ రక్షించు వైపు దృష్టి సారించవలెను. తద్వారా అల్లాహ్ శుభములను పొందువారగుదురు, పాపముల నుండి దూరముండువారగుదురు. మీరిలా చేసినచో మీ సంతానము కూడ సురక్షితముగా యుండును. మీ గృహములు కూడ అల్లాహ్ శుభములతో నిండిపోవును. ... విప్లవము సృష్టించుటకు కారణమగు స్త్రీలలో మీరు పరిగణించబడుదురు. ఈ ఆధ్యాత్మిక విప్లవమును సృష్టించుటకు కారకులయ్యేందుకు అనుగ్రహించుగాక! ఆమీన్". (ఖితాబ్ స్త్రీల జల్సా సాలానా మారిషస్ 2005)

## ఉపదేశము : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

**" మీరు నా ఈ మాటలను బహుశ ఎక్కడా విను భాగ్యము లేని ఒక వ్యక్తి వాగ్మూలాలుగా భావించి, ఆదర్శప్రాయముగా నిలుచునట్లుగా వాటిని ఆచరించుము......... ఒకవేళ మీరు ఇలా నడుచుకోలేక పోవుచున్నచో, ఆచరించలేక పోవుచున్నచో ఈ జమాఅత్‌లో చేరడం వెనుక ఉన్న మీ ఉద్దేశం ఏమిటో నాకు తెల్పండి?. నేను చాటు మాటు మార్పును ఆశించడం లేదు. బహిర్గతమైన మార్పును ఆశిస్తున్నాను." (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 125)**

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz